@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శనివారం 12 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



## స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

- బ్రిక్స్ దేశాలు దీన్ని వాడుకోవచ్చు: మోదీ
- ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపర ఆంక్షలు పెరుగుతుంటే, భారత్ ఆర్థిక బంధాల్ని బలోపేతం చేస్తుందన్న మోదీ
- వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక అని ప్రస్తావించిన పుతిన్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందన్న ఇరాన్ అధ్యక్షుడు
- ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోంది

## డీఎస్సీపై జగన్ విషం కక్కడం
# బాధాకరం

- మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలుసా?
- డీఎస్సీపై వైఎస్సార్సీపీ ఆరోపణలపై ఎక్స్ వేదికగా స్పందించిన మంత్రి లోకేశ్
- కోర్టు చివాట్లు పెట్టినా జగన్‌లో మార్పు రాలేదు
- ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదు



**అమరావతి**

మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలుసా? అని మంత్రి లోకేశ్ ప్రశ్నించారు. డీఎస్సీ ప్రక్రియపై జగన్ విషం కక్కడం చాలా బాధాకరమని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ ఆరోపణలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన వీడియో విడుదల చేశారు. కోర్టు చివాట్లు పెట్టినా జగన్‌లో మార్పు రాలేదన్నారు. ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదని, వారి జోలికొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువత కష్టాలు చూశానన్న లోకేశ్, ఏటా 3 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్లలో సుమారు 30 వేల టీచర్లు భర్తీ చేస్తామని తేల్చి చెప్పారు. - మిగతా3లో

## దస్త్రాల పరిష్కారంలో
# జాప్యం వద్దు



- సీఎం చంద్రబాబు సమీక్షకు అధికారుల డుమ్మా
- వివరణ తీసుకోవాలంటూ సీఎస్‌కు సీఎం ఆదేశం
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు వెంటనే పరిష్కరించాలి
- స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది జాబ్‌ఛార్ట్ సిద్ధం చేయండి
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డ్రోన్లతో వైద్యం, వ్యర్థాలతో సంపద..
- ఏపీ కలెక్టర్ల బెస్ట్ ఐడియాలు!

**అమరావతి**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజులుగా జరుగుతున్న కలెక్టర్ల సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్ విజయానంద్‌ను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వంలో పాలన వేగంగా సాగాలంటే దస్త్రాల పరిష్కరించడంలో జాప్యం ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులను ప్రశంసించిన సీఎం.. గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల సమయం తీసుకుంటున్న మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుకు కొందరు అధికారులు హాజరుకాకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరుపై వివరణ తీసుకోవాలని సీఎస్ సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. - మిగతా3లో




## బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

- ఏఐ నుంచి వాణిజ్యం వరకు వీటిపైనే ఫుల్ ఫోకస్!
- శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు సర్వం సిద్ధం
- ఈ మెగా సదస్సుకు హాజరుకానున్న ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు
- ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రావనుండటం ఆసక్తి



## 'భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే'

- కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు- బీజేపీ కౌంటర్!
- రష్యాతో మైత్రి క్రెడిట్‌కు సంబంధించి కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం
- రష్యాతో బలమైన సంబంధాలకు నెహ్రూనే కారణమంటున్న కాంగ్రెస్
- దేశాన్ని కాంగ్రెస్ ముంచితే మోదీ నిర్మించారని బీజేపీ కౌంటర్!



## నేతన్నలకు
# ఊరట

- నూతన నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తులో కీలక నిబంధన మినహాయింపు
- 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు ఇస్తాం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**అమరావతి**

నూతన నేతన్న భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న చేనేతలకు ఊరటనిచ్చేలా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్న భరోసా పథకం కింద పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేతలు బ్యాంకు స్టేట్ మెంట్ అందజేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మాస్టర్ వీవర్ నుంచి వేతనాలు తీసుకున్న వివరాలు అందజేస్తే సరిపోతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రకాల పెన్షన్లు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల ఏడో తేదీ నుంచి వద్ధ్యాప్యం, వితంతు, - మిగతా3లో

## యథాతథంగా
# ఎక్సైజ్ ట్యాక్స్

- అక్టోబర్ 1 నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ
- 2026-27 ఎక్సైజ్ పాలసీ విడుదల
- దుకాణాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి
- 2026-27 మద్యం విధానంపై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- మద్యం దుకాణాల మంజూరు, ఫీజుల విధివిధానాలపై మార్గదర్శకాలు విడుదల




**అమరావతి**

2026-27 ఎక్సైజ్ పాలసీపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం దుకాణాల మంజూరు, ఫీజుల విధివిధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ కొత్త ఎక్సైజ్ విధానం 2026 అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. కొత్త పాలసీలో మద్యం దుకాణాల సంఖ్యను పెంచడం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలను ఓపెన్ కేటగిరీలో, మరో 340 దుకాణాలను కల్లుగీత కార్మికులకు రిజర్వ్‌డ్ కేటగిరీలో కేటాయించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం ఉన్న దుకాణాలకు వర్తిస్తున్న రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను యథాతథంగా కొనసాగించనున్నారు. ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.60.5 లక్షలు : 50 వేలలోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.60.5 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.30 లక్షల ఫీజును నిర్ణయించారు. 50 వేల నుంచి 5 లక్షల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీకి రూ.71 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.35 లక్షల ఫీజు వసూలు చేయనున్నారు. 5 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలు, పట్టణాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.93.5 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.46.8 లక్షల ఫీజు నిర్ణయించారు. పర్మిట్ రూమ్‌లకు రూ.5 లక్షలు : అదేవిధంగా పర్మిట్ రూమ్‌లకు - మిగతా3లో



## ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు
## పుతిన్ సవాల్

- 'బ్రిక్స్' బలమెంతో చెప్పిన రష్యా అధ్యక్షుడు!
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40 శాతానికి పైగా ఉందన్న పుతిన్



## యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

- విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్‌లీక్, అధిక ఫీజుల గురించి ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు
- వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమన్న ప్రతిపక్షనేత

# బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

ప్రపంచ దేశాల చూపు ఇప్పుడు భారత్ వైపు మళ్లింది. అంతర్జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు దేశ రాజధాని దిల్లీ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భారత్ అధ్యక్షతన దిల్లీ వేదికగా శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు హాజరవుతున్నారు. రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్ సహా 11సభ్య దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రావనుండటం ఆసక్తి రేపుతోంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, వాణిజ్య ఉద్రిక్తతలు, ఆర్థిక సవాళ్ల నడుమ గ్లోబల్ సౌత్ దేశాల అభివృద్ధి ప్రాధాన్యతలను గళమెత్తేందుకు భారత్ ఈ వేదికను సిద్ధం చేసింది. ప్రపంచ జనాభాలో సగం వాటా ఉన్న ఈ బ్రిక్స్ కూటమి దిల్లీ వేదికగా ఏ నిర్ణయాలు తీసుకోబోతోందో ఈ కథనంలో చూద్దాం.

**ఉమ్మడి తీర్మానంపై ఏకాభిప్రాయం కుదురుతుందా?**

ప్రస్తుత ప్రపంచ ఆర్థిక అస్థిరత, ఉక్రెయిన్- పశ్చిమాసియా సంక్షోభాలు, అమెరికా వాణిజ్య- సుంకాల విధానాల నేపథ్యంలో దిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. "స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం"అనే థీమ్‌తో భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ సదస్సును నిర్వహిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి అయిన గ్లోబల్ సౌత్ ఆర్థికాభివృద్ధికి బ్రిక్స్‌ను ఒక ఇంజిన్‌గా మార్చాలని భారత్ పక్కా వ్యూహంతో అడుగులు వేసింది. ముఖ్యంగా ఆహార భద్రత, కృత్రిమ మేధ, ఇంధన స్థిరత్వం, సప్లై చైన్ సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా అగ్రనేతలు ఈ వేదికపై సమగ్రంగా చర్చించనున్నారు. అయితే, పశ్చిమాసియా సంక్షోభం విషయంలో సభ్య దేశాలైన ఇరాన్, యూఏఈ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నందున ఈ సదస్సులో ఉమ్మడి తీర్మానంపై ఏకాభిప్రాయం కుదురుతుందా? లేదా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.




**ఏడేళ్ల విరామం అనంతరం తొలిసారిగా జిన్‌పింగ్ భేటీ**

ఈ సదస్సులో ప్రధాన ఆకర్షణగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పాల్గొంటున్నారు. 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత దాదాపు ఏడేళ్ల విరామం అనంతరం ఆయన తొలిసారి భారత్‌లో పర్యటిస్తున్నారు. వీరితో పాటు రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్-సిసి ఈ సదస్సులో పాల్గొనున్నారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ సహా డబ్ల్యూటీఓ, డబ్ల్యూహెచ్‌ఓ, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు కూడా ఈ సమావేశాలకు హాజరుకానున్నారు. ఇంకా ఉగాండా, నైజీరియా, క్యూబా, బెలారస్, వియత్నాం, కజకిస్థాన్ తదితర భాగస్వామ్య దేశాల ప్రతినిధులు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొంటారని విదేశాంగ శాఖ తెలిపింది.

**ఇక, సదస్సు షెడ్యూల్ విషయానికొస్తే,**

శనివారం మధ్యాహ్నం 02:35 నిమిషాలకు ఇంక్లూసివ్ గ్లోబల్ గవర్నెన్స్ అనే అంశంపై తొలి సెషన్ ప్రారంభమవుతుంది. సాయంత్రం 04:25 నిమిషాలకు భారత్ ఇన్నోవేట్స్ ఎగ్జిబిషన్‌ను నేతలు తిలకిస్తారు. సాయంత్రం 05:05 నిమిషాలకు భారత్ మండపం ప్రాంగణంలో సాంప్రదాయక గ్రూప్ ఫొటో, మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుంది. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చే ప్రత్యేక విందుతో మొదటి రోజు ముగుస్తుంది. ఆదివారం ఉదయం ప్రధాన సమావేశాల అనంతరం దిల్లీ డిక్లరేషన్ విడుదలతో ఈ చారిత్రక సదస్సు ముగియనుంది. కాగా, భారత్ నాల్గోసారి ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తోంది. గతంలో 2012, 2016, 2021లో భారత్ అధ్యక్షత వహించింది. చివరగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు 'దిల్లీ డిక్లరేషన్' ఆమోదంతో ముగుస్తుంది.

# స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య అడ్డంకులు పెరుగుతున్న సమయంలో భారత్ మాత్రం ఇతర దేశాలతో ఆర్థిక సంబంధాల్ని బలోపేతం చేసేలా ఆర్థిక వారధుల్ని (ఆర్థిక బంధాలు) నిర్మిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు భారత్ సుమారుగా 40 దేశాలతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్స్ కుదుర్చుకుందని ఆయన స్పష్టం చేశారు. దిల్లీలో జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ లీడర్స్ సెషన్‌లో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యాపారాలకు అడ్డంకుల్ని తొలగించడం, ఈ రంగంలో సరికొత్త అవకాశాల్ని మరింత విస్తరించడంపైనే భారత్ దృష్టి సారిస్తుందని, ఇదే తమ విధానమని వ్యాఖ్యానించారు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో దిల్లీ భారత్ మండపం వేదికగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరగనుండగా, దాని ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ నాయకుల సమావేశం నిర్వహించారు.

"నేడు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపరమైన ఆంక్షలు (ట్రేడ్ బారియర్స్) పెరుగుతున్నప్పటికీ, భారత్ మాత్రం ఆర్థిక సంబంధాల్ని బలోపేతం చేస్తోంది. ఆర్థిక వారధుల్ని నిర్మిస్తోంది. 2014 నుంచి మేము దాదాపు 40 దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నాం. అందుకే బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న ఈ వేళ భారత్ వ్యవసాయం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ గ్రిడ్స్ వంటి రంగాల్లో కొత్త సహకార నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేశాం."

**'ఆ పరిశ్రమలకు మేం ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తున్నాం'**

ఇంకా తాము స్టార్టప్స్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తున్నామని మోదీ చెప్పారు. ఇందులో భాగంగా బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్,



బ్రిక్స్ ఎంఎస్‌ఎంఈ పోర్టల్, బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ వంటి వినూత్న వేదికల్ని ప్రారంభించామని, బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులు వీటిని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 2006లో కేవలం 4 దేశాలతో ప్రారంభమైన బ్రిక్స్ ప్రయాణం, ఈ 20 ఏళ్లలో సభ్యులు, భాగస్వాములు కలిపి 21 దేశాల కుటుంబంగా అవతరించిందని ఈ సందర్భంగా మోదీ అన్నారు. ఇప్పుడు ప్రపంచ జనాభాలో సుమారు 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతానికిపైగా వాటా బ్రిక్స్ దేశాలదేనని స్పష్టం చేశారు.

ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోందని మోదీ వ్యాఖ్యానించారు. ఇక ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి నెలకొన్నా భారత్ మాత్రం ఇంధనం నుంచి టెక్నాలజీ వరకు శక్తిమంతమైన సరఫరా వ్యవస్థల్ని ఏర్పాటు చేసిందని, నిలకడగా వృద్ధి, ఆర్థిక స్థిరత్వానికి భారత్ గ్యారెంటీ ఇస్తోందని పేర్కొన్నారు. ఇదే సెషన్‌లో డిజిటల్ పేమెంట్స్ గురించి కూడా ప్రస్తావించారు. భారత సాంకేతికత యూపీఐ ద్వారా ఆర్థిక సేవలు విస్తృతంగా ప్రజలకు చేరాయని, డిజిటల్ ట్రాన్సాక్షన్లకు మరింత ఊతం లభించిందన్నారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్ టైమ్ డిజిటల్ పేమెంట్స్‌లో 50 శాతం యూపీఐ టెక్నాలజీనే వినియోగిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

**వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక- పుతిన్**

బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు, అంతర్జాతీయ సంబంధాల్ని మరింత బలోపేతం చేసేందుకు నమ్మకమైన వ్యాపార భాగస్వామ్యాలే మూలస్తంభాలని, వెన్నెముక వంటివని స్పష్టం చేశారు. బ్రిక్స్ సభ్యదేశాల మధ్య వ్యాపార భాగస్వామ్యాలు పెరుగుతుండటం శుభపరిణామం అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు జరుగుతున్నాయని పుతిన్ వివరించారు. 20వ శతాబ్దం రెండో అర్ధభాగంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసించినట్లుగా చెప్పుకుంటున్న అభివృద్ధి చెందిన దేశాల స్థానంలో, ఇప్పుడు కొత్త ఆర్థిక చోదక శక్తులు (గ్లోబల్ గ్రోత్ ఇంజిన్స్) రూపుదిద్దుకుంటున్నాయన్నారు.

**ఇది అత్యంత క్లిష్ట సమయం- పెజెష్కియాన్**

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అన్నారు. ఇలాంటి సవాళ్లను బ్రిక్స్ సమర్థంగా ఎదుర్కోవాలని బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ నాయకుల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు పెరిగిపోతున్నాయని పెజెష్కియాన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా రాజకీయ ఒత్తిడి తేవడానికి ఆర్థిక పర ఆంక్షలనే ఆయుధాలుగా వాడుకుంటున్నారని విమర్శించారు.

# 'భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే'

దిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో దేశంలో రాజకీయం తీవ్ర స్థాయికి చేరుకుంది. బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీ వేళ భారత్- రష్యా మైత్రి క్రెడిట్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. ప్రధాని మోదీ తన సొంత ప్రచారాన్ని పక్కనబెడితే, ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన సంబంధాలే ఉన్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. 1950- 80ల కాలంలోనే తొలుత అప్పటి ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ హయాంలోనే ఉక్కు నుంచి మొదలుకొని ఇంధనం, రక్షణ, అంతరిక్ష రంగాల్లో రష్యాతో (అప్పటి సోవియట్ యూనియన్) భారత్‌కు బలమైన సంబంధాలకు పునాదులు పడ్డాయని ఆయన గుర్తు చేశారు.

1955లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ యూనియన్‌లో 16 రోజుల పాటు పర్యటన చేయడం, అదే ఏడాది సోవియట్ నాయకులు భారత్‌లో పర్యటించడం ఈ సంబంధాలకు ముఖ్యమైన మలుపుగా జైరాం రమేశ్ అభివర్ణించారు. 1971లో ఆగస్ట్ 9న దిల్లీలో భారత్-సోవియట్ శాంతి, స్నేహం, సహకార ఒప్పందం కుదిరిందని గుర్తు చేశారు. ఇక 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత కొంత కాలం రష్యా- భారత్ సంబంధాలకు బ్రేక్ పడిందని, 1998లో మళ్లీ ప్రిమకోవ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ నాయకత్వంలో సంబంధాలు మళ్లీ బలపడ్డాయని వెల్లడించారు. ఆ తర్వాత వాజ్‌పేయీ, మన్మోహన్ సింగ్ కాలంలో కీలక బ్రహ్మోస్ క్షిపణి ప్రాజెక్ట్



సహా ఎన్నో భాగస్వామ్యాలు విస్తరించాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు.

'దాదాపు ఏడేళ్ల పాటు సాగిన బ్రహ్మోస్ మిసైల్ జాయింట్ వెంచర్ ప్రక్రియను పుతిన్, అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయితో కలిసి తుదిరూపు ఇచ్చారు. ఆ తర్వాత మన్మోహన్ సింగ్ హయాంలో ఈ సహకారం మరింత విస్తరించింది. దిల్లీ, హైదరాబాద్, తిరువనంతపురంలో సంబంధిత కేంద్రాలు ఏర్పాటు చేశారు' అని జైరాం రమేశ్ తెలిపారు. ఇంకా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్ 2010 డిసెంబర్ 22న ఐఐటీ బాంబేను సందర్శించిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

**కాంగ్రెస్ దేశాన్ని ముంచితే మోదీ నిర్మించారు- బీజేపీ ఎదురుదాడి**

అయితే కాంగ్రెస్ విమర్శలపై బీజేపీ కూడా అంతే ఘాటుగా స్పందించింది. విదేశాంగ విధానంపై చర్చ జరిగిన ప్రతిసారీ కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు దేశంలో ప్రతికూల వాతావరణం సృష్టిస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. కాంగ్రెస్ దేశాన్ని ముంచితే, ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీ పునర్నిర్మించిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉండేదని, అదే ఇప్పుడు మోదీ నాయకత్వంలో ప్రపంచంలోని టాప్- 5 ఆర్థిక వ్యవస్థల్లో భారత్ చేరిందని అన్నారు. ప్రస్తుతం భారత్ బ్రిక్స్‌లోనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనూ మంచి స్థానంలో నిలిచిందని వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం, సప్లై చెయిన్‌లో అంతరాయాలు, గల్ఫ్‌లో యుద్ధం వంటి సవాళ్లు ఉన్నప్పటికీ భారత వృద్ధి రేటు 7.8 శాతంగా ఉందని తెలిపారు.

**బ్రిక్స్‌లో ఇండియా మాయమయ్యే పరిస్థితి ఉండేది- సంబిత్ పాత్రా**

ఇదే సమయంలో బీజేపీ ఎంపీ, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మరింత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2011-12 కాంగ్రెస్ పాలన సమయంలో భారత్ అధిక ద్రవ్యోల్బణం, అలాగే రూపాయి అత్యంత కనిష్ఠ స్థాయిలకు పతనం కావడం కారణంగా బ్రిక్స్ కూటమిలోని 'x- ఫర్ ఇండియా' స్థానంలో ఇండోనేసియాను చేర్చాలనే కథనాలు వచ్చాయని గుర్తుచేశారు. అదే భారత్ ఇప్పుడు బ్రిక్స్‌లో బలమైన భాగస్వాముల్లో ఒకటిగా నిలిచిందన్నారు. బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం వల్ల భారత్‌కు ప్రయోజనమేంటి? అని కాంగ్రెస్ ప్రశ్నించిన నేపథ్యంలో బీజేపీ ఇలా స్పందించింది. కిందటి రోజు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం- బ్రిక్స్ సదస్సుల వల్ల దేశానికి పెద్దగా ఒరిగేదేం లేదని వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు పుతిన్ సవాల్..




ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పైగా ఉందని చెప్పారు. జీ7 దేశాల వాటా 29 శాతమేనని తెలిపారు. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరం'లో పుతిన్ మాట్లాడారు. గత ఐదేళ్ల గణాంకాలను ఆయన ప్రస్తావించారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో సగానికి పైగా బ్రిక్స్ దేశాల నుంచే వచ్చిందన్నారు. అదే సమయంలో జీ7 దేశాల వాటా 18 శాతంగా ఉందని చెప్పారు. బ్రిక్స్ ఎదుగుదలను పాశ్చాత్య దేశాలు గమనిస్తున్నాయని పుతిన్ అన్నారు. తమ పోటీ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు అవి ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. ఈ పోటీ కొన్ని సందర్భాల్లో అసహ్యకర స్థాయికి చేరుతోందని వ్యాఖ్యానించారు. బ్రిక్స్ దేశాల కోసం కొత్త పెట్టుబడి వేదికను ఏర్పాటు చేయాలని పుతిన్ ప్రతిపాదించారు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా దీనిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు సమీకరించేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. బ్రిక్స్ దేశాలకు భారీ దేశీయ మార్కెట్లు ఉన్నాయని పుతిన్ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం లోతైన మార్పులు జరుగుతున్నాయని చెప్పారు. కొత్త వృద్ధి కేంద్రాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. రష్యాపై 30 వేలకు పైగా ఆంక్షలు ఉన్నాయని పుతిన్ వెల్లడించారు. ప్రపంచం మార్పుల దశలో ఉందని చెప్పారు. ఈ మార్పులు మానవాళి భవిష్యత్తుకు అవసరమని పేర్కొన్నారు.

## యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది



భారత విద్యావ్యవస్థపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. లక్షలాది మంది యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోందని మండిపడ్డారు. వ్యవస్థలోని వైఫల్యాలను ప్రతిరోజూ అనుభవిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల గొంతును వినడం ద్వారానే ఈ వ్యవస్థను బాగు చేయడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్ లీకులు, అధిక ఫీజులు, శిథిలావస్థకు చేరుతున్న మౌలిక సదుపాయాల గురించి శుక్రవారం ఎక్స్? వేదికగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.

"భారత విద్యా వ్యవస్థ ఏ తరాన్ని అయితే ఉన్నత స్థాయికి తీసుకురావాలో అనుకుంటుందో, అదే తరాన్ని విఫలం చేస్తోంది. అయితే, ప్రతిరోజూ దాని వైఫల్యాలను అనుభవిస్తున్న వారి మాటలు వినడం వల్లే ఆ సమస్యను సరిద్దిదడం సాధ్యమవుతుంది. కాబట్టి, విద్యా వ్యవస్థపై మీరు ఎందుకు ఆశ కోల్పోయారు? విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీ అనుభవాలను నాతో పంచుకోండి."

విద్యావ్యవస్థలో లోపాలకు సంబంధించిన అనుభవాలను తనతో పంచుకోవాలని రాహుల్ ఒక ఆన్‌లైన్ లింక్‌ను షేర్ చేశారు. అందరం కలిసి మళ్లీ ఆశలను చిగురింపజేద్దామని ఆయన పిలుపునిచ్చారు. కాగా, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి నిర్వహించనున్న ఛాత్రోం కీ గూంజ్? కార్యక్రమాన్ని ఈ నెల 19న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరగనుంది. వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు. గాంధీ కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్, పుణెలో నాలుగు సమావేశాలను నిర్వహించారు. ఆగస్టు 22న పుణెలో జరిగిన చివరి కార్యక్రమం ప్రత్యేకంగా విద్యార్థినుల కోసం నిర్వహించారు.

**'యువతతో మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా'**

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ యువతతో కలిసి మాట్లాడేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని రాహుల్ అన్నారు. అయితే, కేవలం కొద్దిమందితో మాట్లాడితే ఈ సమస్యకు పరిష్కారం దొరకదని, దేశంలోని ప్రతి ఒక్క విద్యార్థి స్వరాన్ని, వారి బాధను, వారి విలువైన అభిప్రాయాలను వినడం చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం తన ఎక్స్ పోస్టులో రాహుల్ గాంధీ ఈ మేరకు పోస్టు పెట్టారు. 'నేడు అస్తవ్యవస్థమైన విద్యా వ్యవస్థ మీ ఆశల జ్వాలను ఆర్పేసి, మీ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిన తీరును దేశం మొత్తం గమనిస్తోంది' అని పేర్కొన్నారు. అందుకే యువత ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి 'ఛాత్రోం కీ గూంజ్?' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దేశంలోని వివిధ నగరాల్లోని యువతను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్నానని చెప్పారు. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 19వ తేదీన మరోసారి యువత ముందుకు రానున్నట్లు తెలిపారు.

**బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం**

ఇదిలా ఉండగా, ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమంపై అప్పట్లో బీజేపీ, కాంగ్రెస్? మధ్య మాటల యుద్ధం జరిగింది. ఛాత్రోం కీ గూంజ్? కార్యక్రమాన్ని 'పైసే కీ గూంజ్' (డబ్బుల గర్జన) అని బీజేపీ ఎద్దేవా చేసింది. తమ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ విద్యార్థుల పేరు చెప్పుకొని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించింది. ప్రజలను సమీకరించేందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు భారీగా డబ్బు చెల్లించిందని ఆరోపించింది. అయితే, బీజేపీ చేసిన ఆరోపణలపై విపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. జెన్ జీలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న మద్దతుని చూసి బీజేపీ భయపడుతోందని వ్యాఖ్యానించాయి. ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అధికార పార్టీ చేస్తున్న ప్రయత్నాలను చూస్తుంటే రాహుల్ గాంధీ విషయంలో బీజేపీ నిజంగా భయపడినట్లే కనిపిస్తోందని ఎన్‌సీపీ(ఎస్‌పీ) నేత రోహిత్ పవార్ పేర్కొన్నారు.

## ఆర్మీ వెపన్స్ చోరీ కేసులో షాకింగ్ ట్విస్ట్.. పాక్ ఆయుధ డీలర్‌తో మల్లేశ్‌కు సంబంధాలున్నాయా?

బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ వెపన్స్ చోరీ కేసులో దర్యాప్తు కొలిక్కి వస్తున్న కొద్దీ కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న హవాల్దార్ మల్లేశ్‌కు పాకిస్థాన్‌కు చెందిన ఆయుధ డీలర్లతో సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మల్లేశ్ సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించిన అధికారులకు పలు అనుమానాస్పద అంశాలు కనిపించినట్లు సమాచారం. అతడు ఇన్‌స్టాగ్రామ్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఓ ఆయుధ డీలర్‌ను ఫాలో అవుతున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. సదరు పాక్ డీలర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వివిధ రకాల షాట్‌గన్స్, ఏకే-47 తుపాకులకు సంబంధించిన వీడియోలను పోస్టు చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించినట్లు సమాచారం. దీంతో మల్లేశ్ ఆ ఖాతాను ఎందుకు ఫాలో అయ్యాడు? అతడికి ఆ డీలర్‌తో ఏమైనా ప్రత్యక్ష సంబంధాలున్నాయా? అనే అంశాలపై పోలీసులు దృష్టి సారించారు.

# స్థానిక సమరానికి టీడీపీ సన్నద్ధం.. గెలుపే లక్ష్యంగా “బీటీ నాయుడు” దిశానిర్దేశం

గెలుపే లక్ష్యంగా టీడీపీ వ్యూహరచన.. శ్రేణులకు కీలక సూచనలు!
గ్రామస్థాయి నుంచే గెలుపు వ్యూహం.. స్థానిక ఎన్నికలపై టీడీపీ ఫోకస్!
కేడర్‌కు కదనభేరి.. స్థానిక సమరంలో గెలుపే లక్ష్యంగా టీడీపీ వ్యూహం!
పల్లె పోరుకు టీడీపీ పదునైన వ్యూహం.. నాయకులు, కేడర్‌కు కీలక సూచనలు!
స్థానిక సమరానికి టీడీపీ యాక్షన్ ప్లాన్.. గ్రామస్థాయి బలోపేతంపై అధిష్టానం దృష్టి!
గెలుపు గురిపెట్టి టీడీపీ కసరత్తు.. మండలాల నుంచి గ్రామాల వరకు సమన్వయమే ఆయుధం!
స్థానిక ఎన్నికలపై టీడీపీ దూకుడు.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం!

మార్కాపురం : సెప్టెంబర్ 12
(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలుగుదేశం పార్టీ.. ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులను సిద్ధం చేసే దిశగా కార్యాచరణను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా మార్కాపురం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో టీడీపీ అధిష్టానం మార్కాపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులుగా నియమించిన శాసనమండలి సభ్యులు “బీటీ నాయుడు” ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని నియోజకవర్గాల మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల పరిచయ సమావేశం నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కేవలం నియోజకవర్గ స్థాయి నాయకత్వం మాత్రమే కాకుండా గ్రామస్థాయి కార్యకర్తల వరకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సమావేశం ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. గ్రామాల్లో పార్టీ బలం, స్థానికంగా ఉన్న రాజకీయ పరిస్థితులు, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, అభ్యర్థుల ఎంపిక వంటి అంశాలు ఎన్నికల ఫలితాలను



ప్రభావితం చేసే కీలక అంశాలుగా పార్టీ నాయకత్వం భావిస్తున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీ శ్రేణులు ఎన్నికలకు పూర్తి స్థాయిలో సంసిద్ధం కావాలని, గ్రామస్థాయి నుంచి టీడీపీని మరింత బలోపేతం చేయాలని బీటీ నాయుడు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, స్థానికంగా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.
అయితే స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణ అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే పూర్తిగా భిన్నమైన రాజకీయ సమీకరణాలతో సాగుతాయి. గ్రామస్థాయిలో వ్యక్తిగత పరిచయాలు, సామాజిక సమీకరణాలు, స్థానిక సమస్యలు, అభ్యర్థుల వ్యక్తిగత ప్రభావం, నాయకత్వంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయం వంటి అంశాలు కీలకంగా మారుతాయి. దీంతో గ్రామస్థాయిలో బలమైన సమన్వయాన్ని ఏర్పాటు చేయడం టీడీపీకి ఈ ఎన్నికల్లో ప్రధాన సవాలుగా నిలిచే అవకాశం ఉంది.
ఈ నేపథ్యంలో మండల అధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, గ్రామస్థాయి కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచుతూ ముందుకు వెళ్లాలని పార్టీ నాయకత్వం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ



సంక్షేమం, అభివృద్ధిని రాజకీయ ప్రచార అంశంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. స్థానికంగా పార్టీకి ఉన్న బలాలు, బలహీనతలను గుర్తించి ఎన్నికల వ్యూహాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం కూడా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తదితరులు పాల్గొన్నారు.
మొత్తంగా చూస్తే.. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగానే పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో సమీకరించేందుకు టీడీపీ నాయకత్వం అడుగులు వేస్తున్న సంకేతాలు ఈ సమావేశం ద్వారా స్పష్టమవుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే గ్రామస్థాయిలో పార్టీ పరిస్థితిని అంచనా వేసి, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచి, కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు పార్టీకి అవకాశం ఉంటుంది. అయితే ఆ వ్యూహం క్షేత్రస్థాయిలో ఎంత సమర్థంగా అమలవుతుందన్నదే అసలు ఫలితాలను నిర్ణయించే అంశంగా మారనుంది.

# వెయ్యిమంది విద్యార్థుల గలంతో “హ్యాపీ బర్త్ డే మోడీజీ “

ప్రధాని మోధీ శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేసిన గురుకుల పాఠశాల విద్యార్థులు

**విజయవాడ / పామర్రు సెప్టెంబర్ 11 ( మీ వార్త ప్రతినిధి ):**
ఈ నెల 17 న ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ఆధ్వర్యంలో నెలరోజులపాటు వినూత్న కార్యక్రమాల క్యాలెండరు రూపొందించారు. బిజెపి జాతీయ పార్టీ అధ్యక్షులు నితిన్ నబిన్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పి. వి. ఎన్. మాధవ్ ఆదేశాల తో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకూ “సేవా సంకల్ప అభియాన్ “పేరిట రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవకార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.ప్రధాని నరేంద్ర మోదీ 76 సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా 76 వేల పోస్ట్ కార్డులతో విద్యార్థి, విద్యార్థునులు చే శుభాకాంక్షలు తెలపాలని నిర్ణయించి సెప్టెంబర్ 1 న అమరావతి విట్ క్యాంపస్ లో సుమారు రెండు వేల ఐదు వందల పోస్ట్ కార్డులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ , చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీదేవి , పోస్ట్ మాస్టర్ జనరల్ శివరాం పాల్గొని ప్రారంభించారు.
ఆ కార్యక్రమం లో భాగంగా కృష్ణా జిల్లా పామర్రులో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో (బాలురు ) కార్యక్రమం నిర్వహించారు . అక్కడ చదువుతూ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులచే పోస్ట్ కార్డు పై మోడీ నివాసానికి చిరునామా చేస్తూ నరేంద్ర మోడీ 76 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ కార్డులు



ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఇంచార్జి శ్రీమతి నిర్మలా కిషోర్ , రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, ప్రధాన కార్యదర్సులు పేరిచర్ల ఉదయ్ కుమార్, బసవరాజు, రాకేష్ చంద్, ఉపాధ్యక్షులు వుల్లూరి గంగాధర్, చాట్రాగడ్డ రాజశేఖర్,సోషల్ మీడియా కన్వీనర్ లావిన్ బాబు జిల్లా మోర్చా అధ్యక్షులు విజయేద్ర, ఎస్ వి కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
పలువురు విద్యార్థులు కూడా అక్కడి సమస్యలు మోడీ సభముఖంగా మాట్లాడి ఆకట్టుకున్నారు.

# కాలుష్య నియంత్రణలో ఢిల్లీ బెస్ట్

**విశాఖపట్టణం :** రాజధాని ఢిల్లీతో పోటీ పడడమే కాదు బెస్ట్ ర్యాంక్ ని విశాఖపట్నం అందుకుంది. దేశ రాజధానితో సమానంగా విశాఖ పెర్ఫార్మెన్స్ చేయడం ఇక్కడ విశేషం. ఏ విషయంలో అంటే కాలుష్య నియంత్రణలో. పకడ్బందీగా చర్యలు తీసుకుని విశాఖ దేశంలోనే మంచి ర్యాంక్ ని అందుకుంది. అలాగే ఢిల్లీ తో కలసి 21వ ర్యాంక్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో ఢిల్లీ విశాఖ 21వ ర్యాంక్ ని కలిసి పంచుకున్నాయి. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026’ ర్యాంకులలో విశాఖ ఈ విధంగా ఇంట్రెస్టింగ్ రిజల్ట్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకులలో లక్నోకు అగ్ర స్థానం దక్కింది. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో నంబర్ వన్ గా నిలిచింది. అలాగే ఇండోర్ రెండో స్థానంలో ఉంటే 195 పాయింట్లతో జబల్‌పూర్ మూడో స్థానంలో ఉంది. ఇక ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గత ఏడాది ఢిల్లీ 32వ స్థానంలో ఉంది. అయితే ఈసారి ఢిల్లీ తన ర్యాంకును మరింతగా మెరుగుపరుచుకోవడం విశేషంగా పేర్కొంటున్నారు. దేశంలో చూస్తే ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో ఉంటే పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి.ఏమిటీ ర్యాంకులు వీటి వెనక కథ ఏంటి అంటే ఈ ర్యాంకులు అందుకున్న నగరాల్లో కాలుష్యం పూర్తిగా తొలగిపోయింది అని కాదు, అయితే కాలుష్యం విషయంలో ఈ నగరాలు తీసుకుంటున్న కీలక చర్యలు, రోడ్లపై దుమ్ము



ధూళీ లేకుండా సక్రమంగా ఉంచడం, పేరుకుపోకుండా ఘన వ్యర్థాల తొలగింపు, వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వెదజల్లే ఉద్గారాలను వీలైనంత మేరకు తగ్గింపు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, కాలుష్యం మీద ప్రజలలో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకులను జాతీయ స్థాయిలో ప్రకటిస్తారు. ఈ నగరాలలో గాలి నాణ్యత తక్కువగా ఉండొచ్చు అయితే కాలుష్య నియంత్రణ చర్యలు బలంగా అమలు అవుతున్నందువల్ల ఏదో నాటికి నాణ్యమైన గాలి ఆ నగరాలకు దక్కుతుందని అంటున్నారు. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తోంది నిజానికి ఢిల్లీ అంటేనే కాలుష్యం అని చెబుతారు. శీతాకాలంలో అయితే ఢిల్లీలో ఎవరూ ఉండలేని పరిస్థితి తలెత్తుతుంది. విపరీతంగా వచ్చే పొగమంచు అలాగే విషపూరితమైన గాలి ఉన్నప్పటికీ ఢిల్లీ కాలుష్యాన్ని నియంత్రించేందుకు తీసుకున్న చర్యలు గొప్పగా ఉన్నాయని అంటున్నారు. దీని వల్ల ఢిల్లీ ఏదో నాటికి కాలుష్యం కోరల నుంచి బయట పడుతుంది అని అంటున్నారు. అలా పది లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. ఇక విశాఖ విషయం తీసుకుంటే అంతకంతకు ఈ నగరంలోనూ కాలుష్యం పెరిగిపోతోంది. అయితే దానిని నిరోధించేందుకు సరైన సమగ్రమైన చర్యలు చేపడుతూ విశాఖ కూడా దీ బెస్ట్ అనిపించుకుంటోంది. అందుకే మంచి ర్యాంక్ ని పొందింది అని అంటున్నారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధం

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన - గొల్లపల్లి అమూల్య

**రాజోలు సెప్టెంబర్ 11( మీ వార్త విలేఖరి రవి).**



తాటిపాక గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని సాయితేజ బేకరీలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.
బేకరీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పెద్ద ఎత్తున పొగలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే బేకరీలోని సామగ్రి, ఇతర వస్తువులు మంటల్లో దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు.
ప్రమాద విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇన్‌చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య తాటిపాకలోని సాయితేజ బేకరీని సందర్శించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, బాధితులను ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు, జరిగిన ఆస్తి నష్టం తదితర వివరాలను ఆమె తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదం కారణంగా నష్టపోయిన బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. ప్రమాదంలో జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా తన వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రమాదాల నివారణకు విద్యుత్ పరికరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఆమెతో పాటుగా గ్రంథాలయ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,నీటి సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచులు,కార్యకర్తలు అభిమానులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## పోషణ మాసం కార్యక్రమంలో పోషకాహారంపై అవగాహన

**ఎటపాక, సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:**ఎటపాక మండలం నెల్లిపాక పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో వీరాయిగూడెంలో పోషణ మాసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. .ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల



తల్లులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్రోటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారంతో పాటు రాగులు, జొన్నలు వంటి చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో కూరగాయలను పండించి వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం, ప్రీ-స్కూల్ విద్య ప్రాముఖ్యత, చిన్నారుల మెదడు ఎదుగుదలలో పోషకాహారం పాత్రపై వివరించారు. పోషణ మాసం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. రాధమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పి. రవణ, కె. మల్లూరమ్మ, సీత,ప్రభావతి, పాఠశాల ఉపాధ్యాయుడు పి. కిరణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది ఎన్. బాస్కర్, ఏఎన్ఎం శిరీష, సర్పంచ్ కె. భద్రమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతను అవమానిస్తే సహించేది లేదు

దళిత చైతన్య వేదిక నాయకులు

**రాజోలు సెప్టెంబర్ 11 (మీ వార్త విలేఖరి రవి).**
భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానిస్తే సహించేది లేదని దళిత చైతన్య వేదిక నాయకులు అన్నారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం తాటిపాక గ్రామంలో దళిత చైతన్య వేదిక అత్యవసర కార్యవర్గ



సమావేశం వేదిక జిల్లా అధ్యక్షులు లిఖితపూడి బుజ్జి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్ మాట్లాడుతూ రావులపాలెం ఏపీఎస్ఆర్టీసి డిపోలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని చూసి అనుచితంగా మాట్లాడిన గుడాల విశ్వనాద్ ను వెంటనే అరెస్టు చేయ్యాలని సంబంధిత అధికారులను కోరారు. అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడిన వ్యక్తిపై చట్టప్రకారం శిక్షించాలని కేసు పెట్టి తెగువ చూపిన కాకర్ల విజయ ను అభినందిస్తున్నట్లు సంఘ సభ్యులు తీర్మానించారు. వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతిష్టను దెబ్బతీయడానికి విఫలయత్నం చేస్తున్న హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాలన్నారు. హమారా ప్రసాద్ పై జిల్లా కలక్టర్, ఎస్పీ లకు దళిత చైతన్య వేదిక నుండి పిర్యాదు చేసినట్లు బత్తుల మురళీకృష్ణ ఈ సందర్భంగా తెలియచేసారు. అనంతరం అంబేద్కర్ ను అవమానించిన దోషులను అరెస్ట్ చేయాలని దళిత చైతన్య వేదిక నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డపల్లి ప్రసాద్, వేదిక మండల అద్యక్షులు మందపాటి మధు, పొన్నమాటి భాస్కర్, గోగి మోహన్, బుంగ శ్రీను, కారుపల్లి గోపాలన్, పాస్టర్ కడలి ప్రసాద్, బత్తుల శేఖర్, కోరుకొండ కమలాకర్, పోతుల బుజ్జి, మరియు అంబేద్కర్ అభిమానులు దళిత నాయకులు పాల్గొన్నారు

## మట్టి గణపతిని పూజించాలని పెంటపాడులో విద్యార్థుల ర్యాలీ

**పెంటపాడు సెప్టెంబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** మట్టి వినాయకుడినే పూజించాలని, పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని నినాదాలతో పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.పాఠశాల నోడల్ అధికారి డాక్టర్ టీవీ రామకృష్ణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి సందర్భంలోనూ ప్రకృతి సిద్ధమైన వస్తువులనే



వాడాలని, ప్లాస్టిక్, కెమికల్ రహిత పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్ననాటి నుండే గ్లోబల్ వార్మింగ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, భావితరాలకు ముప్పు రాకుండా చూడాలని సూచించారు.గణపతి ఉత్సవాల్లో పత్రితో పూజ చేయడం ప్రకృతి రక్షణకు భగవంతుడు ఇచ్చిన ఏర్పాటు అని, డీజే సౌండ్లతో ధ్వని కాలుష్యం చేయకుండా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దాట్ల పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 11:,( మీ వార్త ప్రతినిధి )**
జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం అటవీ ప్రాంగణంలోని అటవీ అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. అడవుల పరిరక్షణలో, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అటవీ అమరవీరుల ఆశయ సాధన కోసం, అడవుల ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరుతూ అటవీ ప్రాంగణం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎ. వెంకట సుబ్బయ్య, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి. దుర్గా కుమార్ బాబు, ప్రభుత్వ కలప మరియు వెదురు డిపో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి. రాజు,
ఐ=ా ధర్మారావు,
ఎఫ్ఎస్ఓలు రాంబాబు, ఎంఎస్ఆర్ మూర్తి
రేంజ్ రైటర్ బాజీ.సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు



# ఆరు రోజుల పనికి చెల్లుచీటి.. ఐదు రోజుల పనిదినాలకే బ్యాంకర్ల పట్టు!

బ్యాంకు ఉద్యోగులపై పని భారం ఎందుకు?
ఐదు రోజుల పనిదినాల డిమాండ్‌కు ఊపందిన మద్దతు
డిజిటల్ యుగంలోనూ ఆరు రోజుల విధులేనా?
పీఎల్ఐలో వ్యత్యాసాలు తొలగించాలని బ్యాంకు ఉద్యోగుల గళం

మార్కాపురం : సెప్టెంబర్ 12
**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
మార్కాపురం: బ్యాంకింగ్ రంగం పూర్తిగా డిజిటల్ దిశగా మారుతున్నప్పటికీ ఉద్యోగుల పని భారం మాత్రం తగ్గడం లేదని, దీనికి పరిష్కారంగా బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్కాపురంలో బ్యాంకు ఉద్యోగులు గళమెత్తారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను యాజమాన్యాలు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. బ్యాంకింగ్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో ఖాతాదారుల సేవలు గతంతో పోలిస్తే వేగవంతమయ్యాయి. మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏటీఎంలు, డిజిటల్ చెల్లింపులు అందుబాటులోకి వచ్చినప్పటికీ బ్యాంకు శాఖల్లో పనిచేసే సిబ్బందిపై బాధ్యతలు మాత్రం అనేక రెట్లు పెరిగాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు, రుణాలు, రైతు సంబంధిత ఆర్థిక సేవలు, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలులో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

**ఆరు రోజుల పనిదినాలపై అభ్యంతరం**
ఇప్పటి పరిస్థితుల్లో ఉద్యోగులకు వారానికి ఆరు రోజుల విధులు కొనసాగించడం వల్ల పని ఒత్తిడి పెరుగుతోందని యూనియన్ నాయకులు అన్నారు. ఉద్యోగులకు విశ్రాంతి, కుటుంబ సమయానికి తగిన అవకాశం కల్పించడం కూడా పని సామర్థ్యాన్ని పెంచే అంశమేనని పేర్కొన్నారు. వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేస్తే ఉద్యోగులకు మెరుగైన పని-వ్యక్తిగత జీవన సమతుల్యత లభించడంతో పాటు తదుపరి పనిదినాల్లో మరింత ఉత్సాహంతో సేవలందించే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో పనిచేసే ఉద్యోగుల పని స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని ఐదు రోజుల పనిదినాల అంశాన్ని ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు సానుకూలంగా పరిశీలించాలని వారు కోరారు. ఇతర రంగాల్లో పని విధానాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా బ్యాంకింగ్ రంగంలో కూడా ఉద్యోగుల పని పరిస్థితులపై పునరాలోచన అవసరమని అభిప్రాయపడ్డారు.




**పీఎల్ఐలో అసమానతలపై ఆగ్రహం**
ఇదే సమయంలో పని ఆధారిత ప్రోత్సాహకాలు (పీఎల్ఐ) విషయంలో ఉద్యోగుల మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించాలని యూనియన్లు డిమాండ్ చేశాయి. ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించే విధానంలో పారదర్శకత, సమానత్వం ఉండాలని కోరారు. ముఖ్యంగా స్కేల్-3 ఉద్యోగులు, క్లరికల్ సిబ్బంది విషయంలో ప్రోత్సాహకాల అమలుపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు.
ఉద్యోగుల నుంచి మెరుగైన పనితీరును ఆశించే యాజమాన్యాలు, అందుకు అనుగుణంగా వారికి తగిన పని పరిస్థితులు, విశ్రాంతి, న్యాయమైన ప్రోత్సాహకాలను కూడా కల్పించాల్సిన బాధ్యత ఉందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగం ఆర్థిక వ్యవస్థకు కీలకమైన రంగంగా ఉన్న నేపథ్యంలో ఉద్యోగుల సమస్యలను కేవలం కార్మిక సమస్యగా కాకుండా బ్యాంకింగ్ సేవల నాణ్యతకు సంబంధించిన అంశంగా చూడాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఐదు రోజుల పనిదినాలు, పని భారం, పీఎల్ఐలో వ్యత్యాసాలు వంటి అంశాలపై ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు త్వరితగతిన చర్చించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ యూనియన్ నాయకులు కాశిరెడ్డి, గౌస్ భాష, రామారావు, సురేష్ బాబు, దిలీప్, గీతాంజలి, తారక్, భాస్కరరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు ప్రతాపరెడ్డి, శివకుమార్, సౌజన్య, కరూర్ వైశ్యా బ్యాంకు నాయకులు చైతన్య, రమణారెడ్డి, హరిబాబు, కెనరా బ్యాంకు నాయకులు శ్రీనివాసరెడ్డి, కృపారావు, అబ్దుల్ రహమాన్, ఇండియన్ బ్యాంకు నాయకులు వేణు, మల్లికార్జున నాయక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నాయకులు భువనేశ్వర్, గోవర్ధనాచారి, ఆదినారాయణ, సొసైటీ బ్యాంకు నాయకులు కృష్ణ, ట్రేడ్ యూనియన్ నాయకులు రఫీ, నాసరయ్య, ఖాసిం తదితరులు పాల్గొన్నారు. వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# మచిలీపట్నం మేయర్ కూటమి అభ్యర్థి గా బుల్లెట్ ధర్మారావు అవకాశం కల్పించాలి

**మచిలీపట్నం సెప్టెంబర్ 11(మీ వార్త ప్రతినిధి)**
వంగవీటి రాధ మిత్ర మండలి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు మహిళా కమిటీ సభ్యులు పాల్గొని జరగబోవు కార్పొరేషన్ ఎన్నికలలో మచిలీపట్నంలో 10 కార్పొరేటర్ వార్డులను, మేయర్ అభ్యర్థిగా బుల్లెట్ ధర్మారావు కూటమి తరపున,కేటాయించవలసిందిగా కూటమి పెద్దలకు విజ్ఞప్తి చేశారు . గత 40 సంవత్సరాలుగా బుల్లెట్ ధర్మారావు రాధా రంగా మిత్రమండలి నడిపిస్తూ అన్ని కులాల వారిని మతాల వారిని కలుపుకుని మహిళలకు కూడా సమాన భాగస్వామిలు గా వారికి పదవులు ఏర్పాటు చేసి ఎవరు కష్టాల్లో ఉన్న ఆపదలో ఉన్న వారిని ఆదుకునే వ్యక్తి బుల్లెట్ ధర్మారావు అని తెలుపుతూ రాష్ట్రంలో జరిగిన గత ఎన్నికలలో కూటమి గెలుపునకు ఎంతో కృషి చేశారని సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ , రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ కు విజ్ఞప్తి చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర,మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి గెలుపునకు బుల్లెట్ ధర్మారావు కృషి చేశారని ఈ సందర్భంగా ఎంపీ బుల్లెట్ ధర్మారావు కి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవిని కేటాయించవలసిందిగా వినతి పత్రం అందజేశారని కానీ పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీకి ఆ పదవిని కేటాయించడం వలన . కావున తమరు ఈ కార్పొరేషన్ ఎన్నికలలో కూటమి అభ్యర్థి గా బుల్లెట్ ధర్మారావు ప్రకటించాలని మేమందరం కూడా ఆయనను గెలిపించి కూటమికి కానుకగా అందిస్తామని మచిలీపట్నం కార్పొరేషన్ నీ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి పథంలో తీసుకువస్తామని తెలియజేస్తూ. ఈ సందర్భంగా మేము ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ని, బూరగడ్డ వేదవ్యాసు ని, గొర్రెపాటి గోపీచంద్ ని కొంతమంది పెద్దలను కలిసి కోరుతామని తెలియజేశారు.ఈ సమావేశంలో. ఎల్ ఐ సి రాంబాబు, షేక్ సిరాజుద్దీన్, మత్తి వెంకటేశ్వరరావు, వన్నెంరెడ్డి ప్రసాదు, వెన్న నాగఫణి రాజ్, మోకా మల్లిక, తోట విజయ కుమారి, రాయపరెడ్డి నాగమణి, ముంగండ బాలా కుమారి, ఎడ్ల అప్పాయమ్మ, గోపిశెట్టి దుర్గ, ఉమ్మారెడ్డి నాగమణి, యాదల పుణ్యవతి, బొమ్మసాని లక్ష్మి ప్రసన్న, వన్నెంరెడ్డి కుమారి, విన్నకోట



సుబ్బారావు,అనభం సాయి, తలారి నాగమల్లేశ్వరరావు,జరుగు వెంకట సుబ్బారావు, నరహరిశెట్టి రామకృష్ణ, తోట బుజ్జి నాయుడు, ఇంటి రామారావు, పుప్పాల బాను, ఘంటసాల సుబ్బారావు, నూకల బెనర్జీ,నూకల రమేష్ బాబు, పర్ణం సుబ్బయ్య, బాకీ విజయ్ కుమార్. మరియు రంగా గారి అభిమానులు,పవన్ కళ్యాణ్ గారి అభిమానులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం గావించినారు..

## మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రథమ స్థానం సాధించిన గున్నేపల్లి హైస్కూల్ విద్యార్థులు

**ముమ్మిడివరం సెప్టెంబర్ 11 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో మండలంలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా విజేతలు భాగ్యశ్రీ,శ్రీకర్ మరియు మహాలక్ష్మిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ బోగిశెట్టి శ్రీనివాసరావు,మరియు ఉపాధ్యాయులు కెవివి.
సత్యనారాయణ,పి.సత్యనారయణ,టి.నాగమణి,కె.కృపావరం,ఏవివిఎస్ఎస్.మూర్తి,ఏం.రత్నాజి,కె.నాగరత్నంలు విద్యార్థులను అభినందించారు.



## ప్రజా ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి





జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్పెద్దాపురం సెప్టెంబర్ 11న్యూస్ (మీ వార్త ప్రతినిధి) ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద అందిన అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్.కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను.ఆదేశించారు.శుక్రవారం పెద్దాపురం నియోజకవర్గం స్థాయిలో పెద్దాపురం మండలం ఎంపీడీవో నిర్వహించిన ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు' కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. అధికారులతో కలిసి హాజరై, పెద్దాపురం నియోజకవర్గంలో పరిధిలోని ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీల పట్ల అధికారులు తక్షణమే స్పందించి వేగంగా పరిష్కారం చూపాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నెలా ఒక నియోజకవర్గం చొప్పున నాలుగు సార్లు శు క్రవారంఆనియోజకవర్గంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో ఒక నెల - ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం వరుసగా రెండోవారంనిర్వహించడం జరిగిందన్నారు. వివిధ శాఖలను నమోదు అయిన అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం చూపేందుకు అధికారులు కృషి చేయాలని జేసీ స్పష్టం చేశారు.ఈ వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దాదాపు 36 అర్జీలు స్వీకరించడం జరిగిందని, గతవారం అందిన వాటిని అన్నిటిపై అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుసుకొని ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జేసీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో కృష్ణ మూర్తి, ఎంపీడీవో కెవీ. సూర్యనారాయణ, తహసీల్దార్ పి. శ్రీనివాసు, నియోజకవర్గంలోని ఇతర మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్డబ్ల్యూపీసీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**పెద్దాపురం,సెప్టెంబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని జీ.రాగంపేట గ్రామ స్వర్ణ కార్యాలయం, ఎస్డబ్ల్యూపీసీ కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్కడ సిబ్బంది హాజరు రిజిస్టర్లను,కార్యాలయానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు ఆరా తీశారు. స్వర్ణ గ్రామ కార్యాలయం ద్వారా స్థానిక ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందినిఆదేశించారుఇంటింట చెత్త సేకరణ ప్రక్రియను సక్రమంగా చేపట్టాలిఅనంతరం జీ.రాగంపేటలోని ఎస్డబ్ల్యూపీసీ (ఘన వ్యర్థాల నిర్వహణ) కేంద్రాన్ని జేసీ అపూర్వ భరత్ పరిశీలించారు. గ్రామంలో రోజువారీగా ఇంటింటా సేకరిస్తున్న తడి, పొడి చెత్త సేకరణ తీరును ఆరా తీశారు. ఎస్డబ్ల్యూపీసీ కేంద్రంలో చెత్తను ఏ విధంగా వేరుచేస్తున్నారు, వర్మీ కంపోస్ట్ (సేంద్రియ ఎరువు) తయారీ, తిరిగి ప్రజలకు, రైతులకు అమ్మకం ఏ విధంగా జరుగుతుంది అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పండిస్తున్న కూరగాయలు లను పరిశీలించారు. గ్రీన్ అంబాసిడర్లు రోజు ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్త సేకరణ ప్రక్రియను సక్రమంగా చేపట్టడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణను బులోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.ఈ పరిశీలనలో జేసీ వెంట పెద్దాపురం ఎంపీడీవో కెవీ. సూర్యనారాయణ, తహసీల్దార్ పి.శ్రీనివాసు, గ్రామ సెక్రెటరీ కె.శ్రీనివాసు, ఇతర స్థానిక సిబ్బంది, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులు, చర్మకారుల పింఛన్లకు సచివాలయాల్లో దరఖాస్తులు



**భీమవరం: సెప్టెంబర్ 11: మీ వార్త ప్రతినిధి:** డప్పు కళాకారులు, చర్మకారుల పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకు సాంఘిక సంక్షేమ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేదని పశ్చిమ గోదావరి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. అర్హులైన వారు స్వీయ ధృవీకరణతో గ్రామీణ ప్రాంతాల్లోని స్వర్ణ గ్రామం, పట్టణ ప్రాంతాల్లోని స్వర్ణ వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సంబంధిత సిబ్బంది దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అధికారులు పరిశీలన, క్షేత్రస్థాయి ధృవీకరణ అనంతరం అర్హులైన దరఖాస్తులను తదుపరి ప్రక్రియకు పంపిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియలో సందేహాలు లేదా ఇబ్బందులు ఉంటే సంబంధిత స్వర్ణ గ్రామం లేదా స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

# వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన "డాక్టర్ మన్నే రవీంద్ర"

ప్రాజెక్టు సందర్శనతో పశ్చిమ ప్రకాశం అభివృద్ధిపై మరోసారి చర్చ

ఎర్రగొండపాలెం : సెప్టెంబర్ 12
**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుపై టీడీపీ సీనియర్ నాయకులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ "డాక్టర్ మన్నే రవీంద్ర", కందుకూరు మాజీ శాసనసభ్యులు "దీవి శివరామ"తో పాటు పలువురు టీడీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు.
ఈ పర్యటనలో ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, ఎర్రగొండపాలెం మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు షేక్ జిలాని, మండల టీడీపీ రైతు సంఘం మాజీ అధ్యక్షుడు పోతిరెడ్డి రమణారెడ్డి (మురారిపల్లి), పుల్లలచెరువు మండల టీడీపీ నాయకులు పొట్ల కృష్ణమూర్తి, దోర్నాల మండల టీడీపీ నాయకులు జాకీర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వెలిగొండ.. పశ్చిమ ప్రాంత భవిష్యత్తుకు కీలక ప్రాజెక్టు**
వెలిగొండ ప్రాజెక్టు కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాకుండా పశ్చిమ ప్రకాశం ప్రాంత భవిష్యత్తుతో ముడిపడిన అంశంగా భావిస్తున్నారు. ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల తదితర ప్రాంతాల్లో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టు ద్వారా నీరు అందుబాటులోకి వస్తే



వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాలకు ప్రయోజనం కలగడంతో పాటు, భూగర్భ జలాల పరిస్థితి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి అవకాశాలపై కూడా దీర్ఘకాలిక ప్రభావం ఉండే అవకాశం ఉంది. అందుకే వెలిగొండ అంశం స్థానికంగా ఎప్పటికప్పుడు రాజకీయ, సామాజిక చర్చకు కేంద్రంగా మారుతోంది.

**మన్నే రవీంద్ర పర్యటనకు రాజకీయ ప్రాధాన్యత**
డాక్టర్ మన్నే రవీంద్రకు పశ్చిమ ప్రకాశం ప్రాంత రాజకీయాల్లో ఉన్న అనుభవం నేపథ్యంలో ఆయన వెలిగొండ ప్రాజెక్టు సందర్శనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. గతంలో ప్రజాప్రతినిధిగా, జిల్లా పరిషత్ స్థాయిలో బాధ్యతలు నిర్వహించిన ఆయన ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించడం ద్వారా స్థానిక అభివృద్ధి అంశాలపై తన దృష్టిని మరోసారి చాటినట్లయింది. అయితే ఈ పర్యటనను కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రాంత అభివృద్ధి, నీటి వనరులు, రైతుల భవిష్యత్తు, నిర్వాసితుల సమస్యలతో అనుసంధానించి చూడాల్సిన అవసరం ఉంది. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఎవరికెంత ప్రయోజనం కలుగుతుంది? ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితుల సమస్యలు ఎంతవరకు పరిష్కరించబడ్డాయి? పునరావాసం, ఇళ్ల పట్టాలు, మౌలిక వసతుల విషయంలో ఇంకా ఏం చేయాల్సి



ఉంది? అనే అంశాలపై కూడా సమగ్ర దృష్టి అవసరం.

**నాయకుల పర్యటన.. ప్రజల్లో కొత్త ఆశలు**
మూడు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించడం వల్ల స్థానికంగా వెలిగొండ అంశంపై ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా సీనియర్ నాయకుల ప్రత్యక్ష పరిశీలనతో ప్రాజెక్టు పురోగతి, భవిష్యత్ ప్రయోజనాలపై పార్టీ శ్రేణుల్లో చర్చ మొదలైంది. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ఇకపై రాజకీయ ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రాజెక్టు పూర్తి, నీటి అందుబాటు, నిర్వాసితుల పునరావాసం, రైతుల ప్రయోజనాలు వంటి అంశాలపై కార్యాచరణ స్పష్టంగా కనిపించాల్సిన అవసరం ఉంది. ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వెలిగొండ నీరు వాస్తవంగా తమ పొలాలకు, గ్రామాలకు చేరినప్పుడే ఈ ప్రాజెక్టు లక్ష్యం నెరవేరినట్లవుతుంది. ఈ నేపథ్యంలో డాక్టర్ మన్నే రవీంద్ర తదితర టీడీపీ నాయకుల తాజా పర్యటన పశ్చిమ ప్రకాశం అభివృద్ధి రాజకీయాల్లో వెలిగొండ అంశానికి ఉన్న ప్రాధాన్యతను మరోసారి ముందుకు తెచ్చిన పరిణామంగా నిలిచింది.

# మట్టి విగ్రహాలను పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం: తాడేపల్లి మోహనరావు

పెంటపాడులో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ



**పెంటపాడు సెప్టెంబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** వినాయక చవితి పండుగకు మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షించుకుందామని మానవతగిరి జిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ తాడేపల్లి మోహనరావు అన్నారు.ఆదివారం (14వ తేదీ) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెంటపాడు గేటు సెంటర్ లో ఈ వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తాడేపల్లి మోహనరావు తెలిపారు. కెమికల్ రంగులతో కూడిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, కాలువల నీరు కలుషితమై జలచరాలు మృతి చెందుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..



**జీలుగుమిల్లి.. (మీ వార్త ప్రతినిధి)** సీఎం సహాయ నిధిలో భాగంగా పోలవరం నియోజకవర్గానికి 28వ విడతగా 51 చెక్కులు మంజూరు -- రూ.83 లక్షల 23 వేల విలువైన చెక్కులను బాధితులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు విలువైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుక్కునూరు మండలానికి చెందిన పల్లేల మారేశ్వరికి రూ.66,572 విలువైన సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే బాలరాజు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, పోలవరం నియోజకవర్గానికి 28వ విడతగా 51 చెక్కులు మంజూరయ్యాయని, మొత్తం రూ.83 లక్షల 23 వేల విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి అందజేస్తామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల జనసేన నాయకులు మంత్రి గోపాలకృష్ణ, చల్లా కోటి, గాడిద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# మార్కాపురంలో అట్టహాసంగా 11వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

మార్కాపురం : సెప్టెంబర్ 12 **(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
శతాధిక వసంతాల చరిత్ర కలిగిన మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో 11వ రాష్ట్రస్థాయి బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రారంభ కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయశంకర్ రెడ్డి, సెక్రటరీ బాలాజీ, చైర్మన్ ఆర్.వెంకటరావు, ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.సురేష్, సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, మార్కాపురం డిప్యూటీ డీఈవో పి.శ్రీనివాసులు, మార్కాపురం మండల విద్యాశాఖ అధికారులు రాందాస్ నాయక్, శార్వాణి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా విద్యార్థుల జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల,



నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో 3 శాతం రిజర్వేషన్ కల్పిస్తోందని తెలిపారు. అదేవిధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో బాల్ బ్యాడ్మింటన్ క్రీడను తిరిగి చేర్చేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి 13



జిల్లాల నుంచి బాలబాలికల జట్లు హాజరై తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో మార్కాపురం క్రీడా సందడితో కళకళలాడుతోంది. పోటీలు శనివారం, ఆదివారం కూడా కొనసాగనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.దామోదర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సైమన్, వ్యాయామ ఉపాధ్యాయులు డోలా శ్యామలాదేవి, కె.ఓబులేసు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, 13 జిల్లాల క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వాహిని ఇన్‌స్టిట్యూట్‌లో ఘనంగా జాబ్ మేళా -- 238 మందికి ఉద్యోగ అవకాశాలు




**తిరువూరు సెప్టెంబర్ 11 (మీ వార్తా ప్రతినిధి)** తిరువూరులోని శ్రీ వాహిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి ఎస్ ఎస్ డి సి), నైపుణ్యాభివృద్ధి ఉ శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 355 మందికి పైగా అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వివిధ కంపెనీలు నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో సుమారు 238 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరువూరు నియోజకవర్గ శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఏపీఎస్ఎస్ డిసి, ఎన్ టి ఆర్ జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొని జాబ్ మేళా నిర్వహణను పర్యవేక్షించారు. నిరుద్యోగ యువతకు ఒకే వేదికపై ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఏపీఎస్ఎస్ డిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తూ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తోందని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. నాగేంద్ర తెలిపారు.

# 100 శాతం స్ట్రైక్ రేట్ జనసేన లక్ష్యం

కూటమి పార్టసమన్వయంతో ముందుకెళ్దాం

బరిలోకి బలం ఉన్న ప్రతి చోటా సరైన అభ్యర్థుల విజయమే లక్ష్యం .. ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకెళ్లి 100 శాతం స్ట్రైక్ రేట్ తో గెలుపొందాలని, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడం కంటే బలం ఉన్న ప్రతి చోటా సరైన అభ్యర్థులను బరిలోకి దింపి విజయం సాధించడమే ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన జనసేన పార్టీ 2024 ఎన్నికల ఫలితాల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 100 స్ట్రైక్ రేట్ తో విజయం సాధించాలన్నారు. కూటమి భాగస్వామ్య పక్షాలతో



సమన్వయం పాటిస్తూనే జనసేనకు పట్టున్న ప్రాంతాల్లో సత్తా చాటాలన్నారు. స్థానిక ఎన్నికల్లో వ్యూహాలు భిన్నంగా ఉంటాయని, అభ్యర్థుల ఎంపిక దశ నుంచే పార్టీ నిర్దేశించే నియమాల ప్రకారం ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే అంజిబాబు సూచించారు. 1వ వార్డు నుంచి 39వ వార్డులలో మన బలాబలాలు గుర్తించాలని, 100 శాతం స్ట్రైకింగ్ రేట్ తో విజయమే లక్ష్యంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి, జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళి కృష్ణ, ఏపిఐఐసి



డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలాన్ని చాటేందుకు సమన్వయంతో పని చేయాలని, త్వరలో మరిన్ని సమావేశాలు నిర్వహించి ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం ప్రాధాన్యత ఖచ్చితంగా అందిస్తామన్నారు. కూటమి అభ్యర్థులకు ధోకానే లేదని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సహకార సంఘం నూతన డైరెక్టర్ రాజ్ కుమార్ కు విశ్వబ్రాహ్మణుల సన్మానం...



**చిగురుమామిడి సెప్టెంబర్ 11 (మీ వార్త విలేకరి)** చిగురుమామిడి మండలం సహకార సంఘం నూతన డైరెక్టర్ గా నియామకం అయినా శ్రీరామోజు రాజ్ కుమార్ కు సుందరగిరి విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాములు కోశాధికారి చిలుమోజు శ్రీకాంత్ గౌరవ సలహాదారు రాంపల్లి వెంకటచారి సహాయ కార్యదర్శి విశ్వపతి వెంకటేష్ కార్యవర్గ సభ్యులు సిలుమోజు రాజు కందుకూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ల భౌతిక తనిఖీ

**తల్లాడ, మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ 11:**తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త ఆసరా పెన్షన్ల భౌతిక తనిఖీ కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి అర్హత, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు మరియు నివాస ధృవీకరణ పత్రాలను అధికారులు పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకే పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామ పంచాయతీ కార్యదర్శి, పెన్షన్ ఇంచార్జీ నాగేశ్వరరావు , సామాజిక భద్రత విభాగం డీపీఎం విష్ణు, రాజేశ్వర రావు,ఫీల్డ్ అసిస్టెంట్, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అర్హులైన వారికి త్వరలోనే పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీఓ ఈ సందర్భంగా తెలియజేశారు.



# నరసాపురం నియోజకవర్గంలో పదివేల విఘ్నేశ్వరుని మట్టివిఘ్నాలు, విగ్నేశ్వరుని పూజా పుస్తకాలు పంపిణీ చేసిన పిప్పళ్ళ సుప్రజ

**నరసాపురం ; సెప్టెంబర్ 11 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** రాబోయే వినాయక చవితి సందర్భంగా నరసాపురం నియోజకవర్గంలో పదివేల మట్టి వినాయకుని విఘ్నాలుతో పాటు వినాయకుని పూజ పుస్తకాలు నరసాపురం పట్టణానికి చెందిన సోషల్ వర్కర్ పిప్పళ్ళ సుప్రజ ఆమె భర్త సురేష్ బాబు సహకారంతో గత మూడు రోజుల నుండి భక్తులకు వివిధ గ్రామాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టారు శుక్రవారం పసలదివి గ్రామంలో భక్తులకు మట్టి వినాయకుడి ప్రతిమలు పూజా పుస్తకాలు అందజేశారు ఈ సందర్భముగా ఆమే విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని అలాగే కలుషితం లేని మట్టి వినాయకుని పూజిస్తే పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు అలాగే ప్రతి సంవత్సరం నర్సాపురం నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో వినాయకుని మట్టి విగ్రహాలు భక్తులకు ఇవ్వడం జరుగుతుంద అన్నారు గత మూడు రోజుల నుండి వినాయకుడి విగ్రహాలు పంచిపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు గ్రామాల్లో ధనిక పేద తేడా లేకుండా మట్టి వినాయకుడు ప్రతిమలు మరియు పూజా పుస్తకములు ప్రతి ఒక్కరు తీసుకోవడం చాలా సంతోషకరమని ఆమె అన్నారు ఆమె ఇలా సేవా



కార్యక్రమం చేసినందుకు వివిధ గ్రామ ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిప్పళ్ళ రేషిక, పిప్పళ్ళ సాంబావి, అంబిక, సోషల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటిసమస్యపరిష్కారానికి 473.44 కోట్లు మంజూరు

**అభివృద్దేమాలక్ష్యంసంక్షేమమే మాధ్యేయం బత్తుల**

**కోరుకొండ సెప్టెంబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** రాజానగరం నియోజకవర్గ ప్రజలకుసురక్షితమైనగోదావరి జలాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని,దానికిరాజానగరం నియోజకవర్గం పై ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించి నాలుగు 473.44 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు రాజనగరం నియోజవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. రాజానగరంనియోజకవర్గంలో కోటపై ప్రభుత్వం వచ్చాక ఎన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో నడుస్తుందో దానిపై రాజమహేంద్రవరం శుక్రవారం తనస్వగృహంలో ఏర్పాటుచేసినవిలేకరులుసమావేశంలోఆయనమాట్లాడుత ా..రాష్ట్రఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గంలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కి 215 కోట్లతోగోదావరి జలాలతో సమర్థవంతంగా మంచినీటి సరఫరా,సీతానగరం, రాజానగరం, కోరుకొండ మండలాల్లోని 90 ఆవాసాలకు తాగునీరు లభ్యం. అలాగేరూ. 64.44 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులు3 మండలాల్లో మొత్తం 34 అభివృద్ధి పనులుమంజూరు.రాజానగరం మండలంలో 9 పనులకు



రూ6.65 కోట్లు, కోరుకొండ మండలంలో 16 పనులకు రూ 51.94 కోట్లు, సీతానగరం మండలంలో 9 పనులకు రూ5.84 కోట్లు, రూ. 194 కోట్లతో ఎంవీఎస్ ప్రాజెక్టు,ధవళేశ్వరం రిజర్వాయర్ ఆధారంగా కడియం రాజానగరం పరిసరగ్రామాలకుతాగునీరు.పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా నిర్మాణపనులకు ఆమోదం, అలాగే స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధి, టెంపుల్ టూరిజంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలుచేస్తున్నమన్నారు. నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ తీసుకొని వచ్చే ప్రయత్నాలు, దాని ద్వారా నియోజవర్గంలో నిరుద్యోగ భృతి కల్పించే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. నియోజవర్గం భూములను 22ఎలో చేర్చినభూములకు కొన్నింటికి విముక్తి కలిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరలోనే చేయిస్తామని అన్నారు. అలాగే నియోజకవర్గంలోని మండలాలను కలుపుతూ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు జరిగాయన్నారు. ఎప్పటినుండో శిథిలావస్థలో ఉన్న పలు రోడ్లను కూటమి హయాంలో పక్క రోడ్లు నిర్మించామని, గ్రామాలలో డ్రైనేజీలు, సీసీ రోడ్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి కోట్ల రూపాయలతో నిర్మించామన్నారు. అలాగే రానున్న పుష్కరాలకు మునుకోడలి పుష్కర్ ఘాటును ఒక సుందర ఘాటుగాతీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గం రాజానగరంనియోజవర్గాన్ని తీర్చిదిద్దేందుకుకంకణబద్ధులమై ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్,వేగిశెట్టి రాజు, పాల్గొన్నారు.

# నరసాపురం అంబెడ్కర్ గురుకుల పాఠశాలలో సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం

**తిరువూరు సెప్టెంబర్ 11 (మీ వార్తా ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామం స్థానిక అంబెడ్కర్ గురుకుల పాఠశాలలో సైబర్ నేరాల గురించి అదేవిధంగా బాల్య వివాహాల గురించి, ఆడపిల్లలపై పెరుగుతున్న అత్యాచారాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విస్సన్నపేట ఎస్సై ఏం. అర్జున్ రాజు సభకు అధ్యక్షత వహించారు. రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ రామచంద్ర రావు, సీఐ గురుప్రకాష్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల, నర్సాపురం టిడిపి నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముందుగా విసన్నపేట ఎస్సై. వీ. అర్జున్ రాజ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి, ఆన్లైన్ మోసాలు, ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాల గురించి వాటిని ఏ




విధంగా ఎదుర్కోవాలి అనే విధంగా పిల్లలకు వివరించారు. డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎక్కడ చూసినా ఏ స్టేషన్ లో చూసిన ఎక్కువగా సైబర్ నేరాలే ఎక్కువగా నమోదు అవుతున్నాయి కావున ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడానికి ప్రధాన కారణమని అన్నారు. ఏసీపీ రామచంద్రరావు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా సెల్ఫోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు మోసాలు చేస్తున్నారు.సీఐ గురు ప్రకాష్ మాట్లాడుతూ తెలియని వ్యక్తులతో పర్సనల్ డేటాని ఎవరికి పంచుకోకూడదు అని తెలిపారు మోసపోయిన తర్వాత డబ్బులు తిరిగి తీసుకురావడం కష్టం కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పెరుగుతున్న మోసాలను ముందే కనిపెట్టి అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. అదేవిదంగా బైకు ఉన్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలని తెలిపారు. అనంతరం వివిధ రకాల ఆన్లైన్ మోసాలను తెలియపరిచే కరపత్రాలను విద్యార్థులకు అందజేశారు.

## కష్టసుఖాల్లో కార్యకర్తలకు అండగా నిలవాలి

**టీడీపీ కుటుంబంలా పనిచేయాలి: గొల్లపల్లి అమూల్య**

**రాజోలు, సెప్టెంబర్ 11 ( మీ వార్త ప్రతినిధి ):** తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం వంటిదని, ఆ కుటుంబంలోని నాయకులు, కార్యకర్తలు పరస్పరం కష్టసుఖాల్లో అండగా నిలిచి మానవ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజోలు నియోజకవర్గ ఇన్చార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. శివకోటిలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షురాలు అనుసూరి సునీత పురుషోత్తం అధ్యక్షతన 'క్యాడర్ విత్ లీడర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొల్లపల్లి అమూల్య పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తల సంక్షేమానికి నాయకులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కష్టాల్లో ఉన్న పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా నిలవడం ద్వారా పరస్పర అనుబంధం మరింత పెరుగుతుందని తెలిపారు. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలిచినప్పుడే పార్టీ శ్రేణుల మధ్య సాన్నిహిత్యం, మానవ సంబంధాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారని అమూల్య తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు సమర్థవంతంగా పనిచేశాయని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు చేరువగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో జరగనున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలకు అమూల్య ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ, రాజోలు సొసైటీ అధ్యక్షులు కసుకుర్తి త్రినాధ్ స్వామి, మలికిపురం మండల పార్టీ అధ్యక్షులు అడబాల సాయిబాబా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ, మలికిపురం మండల పార్టీ కార్యదర్శి గోనిపాటి రాజు తదితర నాయకులు, పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## రైఫిల్ షూటింగ్ లో ప్రతిభ చాటిన సుభానీకు ఎమ్మెల్యే అంజిబాబు అభినందనలు



**భీమవరం: సెప్టెంబర్ 11: మీ వార్త ప్రతినిధి:** జాతీయస్థాయి రైఫిల్ షూటింగ్ లో కాంస్య పతాకాన్ని సాధించడం మన జిల్లాకే గర్వకారణమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆగష్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో జరిగిన 17వ సౌత్ జోన్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్ లో భీమవరం ఛాంపియన్ స్పోర్ట్స్ అకాడమీ అధినేత సయ్యద్ సుభానీ కాంస్య పతాకాన్ని సాధించిన సందర్భంగా శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అంజిబాబు వారిని అభినందించి సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ డిసెంబర్ లో జరిగే నేషనల్ రైఫిల్ షూటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రానికి భీమవరానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 50 మీటర్ల రైఫిల్ షూటింగ్ విభాగంలో విశేష ప్రతిభ కనబర్చి సుభానీ కాంస్య పతాకాన్ని సాధించి డిసెంబర్ లో జరిగే నేషనల్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్ కు సుభానీ అర్హత సాధించారని అన్నారు. అనంతరం సుభానీ ని అభినందించి సత్కరించారు. కారుమూరి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

## బొమ్మిడి నాయకర్ నాయకత్వ లక్షణాలకు ఆకర్షితులై పసలదీవిలో జనసేన పార్టీలో 100 మంది చేరిక



**నరసాపురం ; సెప్టెంబర్ 11 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన పార్టీ అధినేత మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నాయకత్వ లక్షణాలకు ఆకర్షితులై నరసాపురం మండలం పసలదీవి గ్రామానికి చెందిన కొట్టు రంగారావు, తన 50 మంది అనుచరులతో కలిసి వైసీపీ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కొట్టు రంగారావు, తో పాటు ఆయన అనుచరులకు జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

## శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి స్వర్ణ వస్త్రం ప్రాజెక్ట్‌కు 16 గ్రాముల బంగారం విరాళం



**భీమవరం: సెప్టెంబర్ 11: మీ వార్తా ప్రతినిధి:** భీమవరం పట్టణంలోని ప్రముఖ ఆరాధ్యదైవం శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి సంపూర్ణ స్వర్ణ వస్త్రం ప్రాజెక్టుకు భీమవరానికి చెందిన గవర శేషగిరిరావు కుమారుడు గవర రాహుల్ పేరు మీద 16 గ్రాముల బంగారాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఆలయ చైర్మన్ బొండాడ నాగభూషణం, ఆలయ ధర్మకర్తలు రామాయణం శ్రీనివాస్, ఉదిశి మీనాక్షి, పాపోలు ఏడుకొండలు, ప్రసాదం తదితరులు దాతలను అభినందించారు. అనంతరం ఆలయ అధికారులు, ధర్మకర్తలు దాతలకు శేషవస్త్రం అందజేసి సత్కరించారు.

## పిఎస్ఎం పాఠశాలలోని విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణి



**భీమవరం: సెప్టెంబర్ 11: మీ వార్త ప్రతినిధి:** రాజ్యసభ మాజీ సభ్యురాలు భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గోలగాని రమేష్ సహకారంతో శుక్రవారం భీమవరం పిఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ కంచాలను పంపిణి చేశారు. రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, వివిధ కార్పరేషన్ డైరెక్టర్లు చెరుకుపల్లి సంతోష్, ఉప్పులూరి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ సీతారామలక్ష్మి అంకుతటిత దీక్షతో పని చేస్తారని, వారి సేవలను గుర్తించి టిడిపి అధినేత చంద్రబాబు రాజ్యసభ సభ్యురాలుగా, ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్ఛార్జిగా పోలిట్ బ్యూరో సభ్యురాలుగా అనేక పదవి బాధ్యతలు అప్పగించి వారికి తగిన గుర్తింపును ఇచ్చారని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులకు చేరుకోవాలన్నారు. తెలుగు యువత పట్టణ అధ్యక్షులు గోలగాని రమేష్ మాట్లాడుతూ సీతారామలక్ష్మి నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆరోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ వారి పుట్టినరోజును పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ కంచాలను పంపిణి చేశామన్నారు. కార్యక్రమంలో మెరగని నారాయణమ్మ, యలమంచిలి శ్రీనివాస్, ఇందుకూరి రామలింగరాజు, మాదాసు కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యానికి కొత్త బలం.. ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల విస్తరణ






**తల్లాడ మీ వార్త ప్రతినిధి.** 11.9.2026 కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక పర్యవేక్షణ తో ఆధునిక వైద్య సేవలకు శ్రీకారం మంత్రుల ప్రత్యేక శ్రద్ధతో సౌకర్యాల విస్తరణ.. ప్రజలకు మరింత చేరువైన నాణ్యమైన వైద్యంత్వరలో ఎంఆర్ఐ సేవలు.. ఇప్పటికే అందుబాటులోకి మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలులిరోగిని కదిలించాల్సిన అవసరం లేకుండా పడక వద్దే ఎక్స్‌రేకలర్ డాప్లర్, కాంట్రాస్ట్ సీటీ, హెచ్ఆర్ సీటీతో అధునాతన నిర్ధారణ సేవలుమాతా శిశు సంరక్షణ కేంద్రంలో 16,961 స్కాన్లు.. 546 టిఫ్ఫా స్కాన్లతో గర్భిణులకు ప్రత్యేక భరోసా

**రేడియాలజీ సేవలకు నిపుణుల బలం.. ఖాళీల భర్తీకి చర్యలు**

ఖమ్మం, సెప్టెంబర్ 11 జర్నలిస్టు వార్త
ప్రభుత్వ ఆసుపత్రి అంటే సాధారణ వైద్యం మాత్రమే అనే భావనను మార్చేలా ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో వైద్య సేవలు క్రమంగా విస్తరిస్తున్నాయి. ఆధునిక వైద్య పరీక్షలు, అధునాతన స్కానింగ్ సదుపాయాలు, రేడియాలజీ సేవలు, మాతా శిశు సంరక్షణ, అత్యవసర రోగులకు పడక వద్దే పరీక్షలు వంటి అనేక సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు నాణ్యమైన వైద్యం మరింత చేరువవుతోంది. ఖరీదైన పరీక్షల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనే అనేక ఆధునిక సేవలు అందుతున్నాయి. జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆసుపత్రిలోని అవసరాలను గుర్తించడం, వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకు రావడం, వాటికి అవసరమైన మౌళిక వసతులు కల్పించడం, వైద్య నిపుణుల కొరతను అధిగమించడం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల విస్తరణకు రాష్ట్ర మంత్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటంతో ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల బలోపేతానికి మరింత ఊతం లభిస్తోంది.

**మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు అందుబాటులోకి:**

ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రికి కొత్తగా 3 పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో అవసరమైన రోగులకు వేగంగా అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితిని బట్టి పరీక్షలు నిర్వహించేందుకు ఈ పోర్టబుల్ యంత్రాలు ఎంతోఉపయోగపడుతున్నాయి.అత్యవసర పరిస్థితుల్లో రోగిని ఒక విభాగం నుంచి మరో విభాగానికి తరలించాల్సిన అవసరాన్ని తగ్గిస్తూ, వైద్యుల సూచన మేరకు అవసరమైన ప్రదేశంలోనే పరీక్ష నిర్వహించే వెసులుబాటు ఏర్పడుతోంది.

**త్వరలో ఎంఆర్ఐ.. కలెక్టర్ చొరవతో సివిల్ పనులు వేగవంతం:**ఖమ్మం సర్వజనాసుపత్రిలో త్వరలో ఎంఆర్ఐ యంత్రం అందుబాటులోకి రానుంది. ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక చొరవతో వేగంగా పూర్తి చేస్తున్నారు. ఎంఆర్ఐ యంత్రానికి అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యంత్రం ఏర్పాటు చేసిన తర్వాత అది నిరంతరాయంగా ప్రజలకు సేవలందించేలా అవసరమైన మౌళిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేస్తున్నారు. మెదడు, వెన్నెముక, కీళ్లు, కండరాలు, అంతర్గత అవయవాలు, తదితర ప్రాంతాలకు సంబంధించిన అనేక సమస్యలను గుర్తించడంలో ఎంఆర్ఐ పరీక్ష ఉపయోగపడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవ అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు అధిక వ్యయంతో కూడిన ప్రైవేటు పరీక్షల భారం తగ్గనుంది.

**పడక వద్దే ఎక్స్‌రే.. తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి ఉపశమనం:**

సర్వజనాసుపత్రిలో పోర్టబుల్ ఎక్స్‌రే, స్థిర ఎక్స్‌రే సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఓపీ, ఐపీ రోగులకు అవసరాన్ని బట్టి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రం అందుబాటులో ఉండటం వల్ల కదలలేని రోగులను పడక నుంచి ఎక్స్‌రే విభాగానికి తీసుకెళ్లాల్సిన అవసరం తగ్గింది. రోగిని పడకపైనే ఉంచి అవసరమైన సమయంలో అక్కడికక్కడే ఎక్స్‌రే తీసే సదుపాయం ఏర్పడింది.
తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, అత్యవసర చికిత్స పొందుతున్నవారు, కదలడానికి ఇబ్బంది ఉన్న రోగులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా మారింది. రోగిని తరలించే సమయంలో కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంతో పాటు వైద్యులకు త్వరగా పరీక్షా ఫలితాలు అందే అవకాశం ఏర్పడింది. అదనంగా ఓపీ, ఐపీ సేవలకు ఎక్స్‌రే యంత్రాలను వినియోగిస్తున్నారు. టీ-హబ్‌లో అదనపు ఎక్స్‌రే యంత్రంతో పాటు మామోగ్రఫీ, స్కానింగ్ సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.

**జనవరి--ఆగస్టులో 13,816 అల్ట్రాసౌండ్ స్కాన్లు:**

ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో అల్ట్రాసౌండ్ సేవలను పెద్ద సంఖ్యలో రోగులు వినియోగించుకుంటున్నారు. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 13,816 అల్ట్రాసౌండ్ స్కాన్లు నిర్వహించారు.జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, అత్యవసర తదితర విభాగాలకు వచ్చే రోగులకు అవసరాన్ని బట్టి అల్ట్రా సౌండ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జులైలో 1,977, ఆగస్టులో 1,943 స్కాన్లు నిర్వహించడం ద్వారా సేవలను పెద్ద సంఖ్యలో రోగులు వినియోగించుకుంటున్న విషయం స్పష్టమవుతోంది.

**మాతా శిశు సంరక్షణలో 16,961 స్కాన్లు:**

గర్భిణీలు, శిశువుల ఆరోగ్య సంరక్షణకు ఖమ్మం మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 16,961 స్కాన్లు నిర్వహించారు. వీటిలో 8,945 ఓబీజీ స్కాన్లు , 5,417 ఉదర భాగం స్కాన్లు , 546 టిఫ్ఫా స్కాన్లు, 2,053 చిన్నారుల స్కాన్లు ఉన్నాయి.నెలవారీగా పరిశీలిస్తే ఓబీజీ స్కాన్లు జనవరిలో 910 నుంచి ఆగస్టులో 1,329కు పెరిగాయి. ఉదర భాగం స్కాన్లు జనవరిలో 455 ఉండగా జులైలో 999కు చేరాయి. చిన్నారులకు నిర్వహించిన స్కాన్లు ఆగస్టులో 388కు చేరాయి.ఇది మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పరీక్షా సేవల వినియోగం పెరుగుతున్నదానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**గర్భంలోని శిశువు ఆరోగ్యం ముందుగానే తెలుసుకునే అవకాశం:**

మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణీల కోసం ప్రత్యేకంగా టిఫ్ఫా స్కాన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. గర్భధారణలో సాధారణంగా ఐదు నుంచి ఆరో నెల మధ్య నిర్వహించే ఈ పరీక్ష ద్వారా గర్భంలోని శిశువు అవయవాల నిర్మాణం, అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితిని ముందుగానే పరిశీలించే అవకాశం ఉంటుంది. పిండంలో అవయవ లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే ముందుగానే వైద్య ప్రణాళిక రూపొందించుకునేందుకు అవకాశం ఉంటుంది.ప్రైవేటు వైద్య కేంద్రాల్లో సాధారణంగా సుమారు రూ. 6 వేల నుంచి రూ.8 వేల వరకు ఖర్చయ్యే ఈ తరహా సేవను ప్రభుత్వ వైద్య వ్యవస్థలో ఉచితంగా అందించడం గర్భిణీలకు ఎంతో ప్రయోజనకరం. టిఫ్ఫా స్కాన్ల సంఖ్యలోనూ గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఫిబ్రవరిలో 19 గా ఉన్న స్కాన్లు , ఆగస్టులో 136కు చేరాయి. జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 546 టిఫ్ఫా స్కాన్లు నిర్వహించారు.

**కలర్ డాప్లర్‌తో రక్తనాళాల సమస్యలకు ముందస్తు గుర్తింపు:**

సర్వజనాసుపత్రిలో కలర్ డాప్లర్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. రక్త నాళాల్లో రక్తప్రసరణను పరిశీలించడం, రక్త నాళాల్లో ఏర్పడే అడ్డంకులను గుర్తించడం వంటి వాటికి ఈ పరీక్ష ఉపయోగపడు తుంది. రక్తనాళాల్లో కొవ్వు నిల్వలు లేదా ఇతర కారణాలతో ఏర్పడే అడ్డంకులను గుర్తించేందుకు కలర్ డాప్లర్ సహాయపడు తుంది. డీప్ వీన్ థ్రాంబోసిస్, సిరలకు సంబంధించిన సమస్యలు, ధమనుల్లో రక్తం గడ్డకట్టడం వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. సకాలంలో వ్యాధిని గుర్తించి అవసరమైన వైద్య చికిత్స లేదా శస్త్రచికిత్స అందించడం ద్వారా చేతులు, కాళ్లకు కలిగే నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుంది. ప్రైవేటు వైద్య కేంద్రాల్లో ఒక్కో పరీక్షకు సుమారు రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకు ఖర్చయ్యే సేవను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురావడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతోంది.

**కాంట్రాస్ట్ సీటీ.. హెచ్ఆర్ సీటీ సేవలు:**

సర్వజనాసుపత్రిలో కాంట్రాస్ట్ సీటీ స్కాన్ సేవలు నిరంతరాయంగా అందిస్తున్నారు. పగలు, రాత్రి మూడు షిఫ్టుల్లో సేవలు కొనసాగిస్తూ అవసరమైన రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కణతులు, వివిధ అవయవాల స్థితిగతులు, ప్రమాదాల్లో గాయాల తీవ్రత వంటి అంశాలను తెలుసుకోవడంలో సీటీ స్కాన్ కీలకంగా ఉంటుంది. హెచ్ఆర్ సీటీ స్కాన్ ద్వారా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులను స్పష్టంగా గుర్తించే అవకాశం ఉంటుంది.మెదడు సంబంధిత వ్యాధులు, పక్షవాతం, మెదడు కణుతులు, ప్రమాదాల్లో గాయాలు తదితర సమస్యలను గుర్తించడంలో కూడా సీటీ స్కాన్ సేవలు ఉపయోగపడు తున్నాయి. ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రి లోనే అందుబాటులో ఉండటం వల్ల రోగులు బయటకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతోంది.

**రేడియాలజీ సేవలకు నిపుణుల బలం:**

గతంలో రేడియాలజిస్టుల కొరత కారణంగా రేడియాలజీ సేవల నిర్వహణలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. సమస్య తీవ్రతను గుర్తించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక చొరవ తీసుకుని రేడియాలజీ సేవలను బలోపేతం చేసే చర్యలు చేపట్టారు. ఇటీవల డాక్టర్ సురేందర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధుల్లో చేరారు. దీంతో రేడియాలజీ విభాగానికి మరింత నిపుణుల బలం చేకూరింది.అదే విధంగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా, పరిధిలోని వైద్య నిపుణుడు డాక్టర్ మురళీకృష్ణను సర్వజనాసుపత్రికి కేటాయించేలా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఫలితంగా రేడియాలజీ సేవలు మరింత పటిష్టమై ప్రజలకు నాణ్యమైన నిర్ధారణ సేవలు అందించే అవకాశం ఏర్పడింది.

**వైద్య సిబ్బంది ఖాళీల భర్తీకి చర్యలు:**

ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన మానవ వనరులపై కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.
అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు చేపట్టారు. వైద్య పరికరాలు అందుబాటులో ఉండటంతో పాటు వాటిని సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన వైద్య నిపుణుల సేవలు కూడా అందుబాటులోకి రావడం ద్వారా ఆసుపత్రి వైద్య సామర్థ్యం మరింత పెరుగుతోంది.

**పరికరం రావడమే కాదు.. నిరంతర సేవలు అందించడమే లక్ష్యం:**

కొత్త వైద్య పరికరాలు అందుబాటులోకి రావడం ఒక దశ మాత్రమే. వాటిని ప్రజలకు నిరంతరం ఉపయోగపడేలా చేయడం మరింత ముఖ్యమైన అంశం. ఈ దిశగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.యంత్రాల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులు, విద్యుత్ సదుపాయాలు, వైద్య నిపుణుల అందుబాటు, సిబ్బంది ఖాళీల భర్తీ వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. దీంతో ఆసుపత్రిలో వైద్య పరికరాలు అందుబాటు లో ఉండటమే కాకుండా వాటి ద్వారా ప్రజలకు నిరంతర సేవలు అందే పరిస్థితి ఏర్పడుతున్నది.

**పేదలకు ఆర్థిక భారం తగ్గిస్తూ.. నాణ్యమైన వైద్యం:**

అత్యాధునిక పరీక్షలు అందుబాటులోకి రావడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఆర్థిక భరోసా లభిస్తోంది. అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్, సీటీ స్కాన్, హెచ్ఆర్ సీటీ, మామోగ్రఫీ, టిఫ్ఫా వంటి అనేక సేవలు అందుబాటులో ఉండటంతో ఖరీదైన ప్రైవేటు పరీక్షా కేంద్రాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతోంది. గర్భిణీల నుంచి చిన్నారుల వరకు, సాధారణ రోగుల నుంచి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి వరకు వివిధ వర్గాలకు అవసరమైన వైద్య సేవలను ఒకే ప్రభుత్వ వైద్య వ్యవస్థలో అందించే దిశగా ఆసుపత్రి ముందుకు సాగుతోంది.

**ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం:**

ఆసుపత్రిలో అందుబాటులోకి వస్తున్న కొత్త సేవలను ప్రజలు క్రమంగా వినియోగించు కుంటున్నారు. జనవరి నుంచి ఆగస్టు వరకు అల్ట్రాసౌండ్ సేవల్లో నమోదైన 13,816 పరీక్షలు, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహించిన 16,961 స్కాన్లు దీనికి నిదర్శనం. అత్యాధునిక పరీక్షా సదుపాయాలు, వైద్య నిపుణుల సేవలు, నిరంతర రేడియాలజీ సేవలు, అత్యవసర రోగులకు పడక వద్దే ఎక్స్‌రే వంటి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతోంది.

**ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. ప్రభుత్వ సేవలను వినియోగించుకోండి:**

ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అయ్యే వరకు వేచి చూడకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించు కోవడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. వైద్యుల సూచన మేరకు అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్, సీటీ స్కాన్, హెచ్ఆర్ సీటీ, మామోగ్రఫీ వంటి పరీక్షలను వినియోగించుకోవాలి.
గర్భిణీలు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అందుబాటులో ఉన్న ఓబీజీ, టిఫ్ఫా, ఇతర స్కానింగ్ సేవలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలి. శిశువు ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకుని అవసరమైన వైద్య ప్రణాళిక రూపొందించు కోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకోవచ్చు.

**ప్రభుత్వ ఆసుపత్రి.. ప్రజల ఆరోగ్యానికి భరోసా:**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో వైద్య సదుపాయాలు విస్తరిస్తున్నాయి. కొత్త పరికరాలు, అధునాతన పరీక్షలు, నిపుణుల సేవలు, మాతా శిశు సంరక్షణ, అత్యవసర సేవలు ఇలా ప్రతి విభాగంలోనూ సామర్థ్యాన్ని పెంచే చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు ఈ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలి. ప్రభుత్వ ఆసుపత్రి మీ ఆరోగ్యానికి అందుబాటులో ఉంది.. ఆధునిక వైద్య సేవలు మీ కోసం అందుతున్నాయి.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## మండల పరిషత్ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి:

ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి డిమాండ్



**పోలవరం మీ వార్త** సెప్టెంబర్ 11పోలవరం మండల పరిషత్ నిధుల వినియోగంపై తక్షణమే ఆడిట్ నిర్వహించి, సమగ్ర విచారణ జరిపించాలని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం గూటాల గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
గత రెండేళ్లుగా 15వ ఆర్థిక సంఘం మరియు జనరల్ ఫండ్ నిధులు ఎంత వచ్చాయి, ఎంత ఖర్చు చేశారు, ఏయే పనులకు ఎంత బిల్లులు చెల్లించారనే వివరాలను మండల పరిషత్ బోర్డు దృష్టికి తీసుకురాకుండా నిధుల కేటాయింపుల్లో తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రెండు కోట్ల రూపాయలకు పైగా నిధులతో మండలంలో పనులు జరిగినట్లు చెప్తున్నప్పటికీ, వాటికి సంబంధించిన తీర్మానాలు ఎప్పుడు ఆమోదించారో కూడా తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. బోర్డు ఆమోదించిన పనులు అసలు క్షేత్రస్థాయిలో జరిగాయా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని, వివిధ శాఖల ద్వారా జరిగిన ఖర్చులపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. అధికారుల నిరంకుశ వైఖరి గతంలో మండల పరిషత్ ఏఓనే ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా వ్యవహరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఎంపీపీ మండిపడ్డారు. నిబంధనల ప్రకారం ప్రతి 90 రోజులకు ఒకసారి సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉండగా, గత రెండేళ్లుగా ఒక్క సమావేశం కూడా ఎందుకు పెట్టలేదని నిలదీశారు. ఇప్పటివరకు కేవలం 13 జనరల్ బాడీ సమావేశాలు మాత్రమే జరిగాయని, ప్రజాప్రతినిధులను చీకటిలో ఉంచి కోట్లాది రూపాయల నిధులను పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై ప్రస్తుత ఎంపీడీవో జి. మణికుమారికి ఫిర్యాదు చేయగా, ఈ నెల 15వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రగడపల్లి ఎంపీటీసీ దాపర్తి మోహన్‌రావు, నాయకులు కాటాల వెంకటేశ్వరరావు, కరిబండి నాగయ్య, పి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల ధరల పెంపు పై నిరసన




**తిరువూరు సెప్టెంబర్ 11 (మీ వార్తా ప్రతినిధి)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం విస్సన్నపేటలో నిత్యవసర వస్తువుల ధరలు ప్రభుత్వం అదుపు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విస్సన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ విధానాలను ఎండబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ విస్సన్నపేట మండల కార్యదర్శి శ్రీ మర్సకట్ల త్యాగరాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న ప్రభుత్వాలు వాటి పెరుగుదలను అరికట్టడంలో విఫలమయ్యాయని ప్రజల మీద మోయలేని భారంగా ఉన్న నిత్యవసర వస్తువుల ధరలను ప్రభుత్వాలు అదుపు చేయడం లేదని శ్రీ త్యాగరాజు విమర్శించారు బియ్యం నూనెలు పప్పు దినుసులు సబ్బులు మొదలగు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వాలు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని కనుక నిత్యవసర వస్తువులు ధరలు పెట్రోలు డీజిల్ ధరలను వెంటనే అదుపులోకి తేవాలని అలాగే వర్షాభావ పరిస్థితుల వలన పంటలు పండే పరిస్థితులు లేనందున విసన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ప్రకటించి ప్రత్యామ్నాయ పంటలకు మార్గాన్ని చూపించి సబ్సిడీలు ద్వారా విత్తనాలు అందించాలని తద్వారా రైతులను ఆదుకోవాలని త్యాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం విస్సన్నపేట తాసిల్దార్ కార్యాలయం నందు వివిధ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొల రాజేష్ వేగి వెంకటేశ్వరరావు పథకముడి నాగేశ్వరరావు పితాని నాగేశ్వరరావు దానయ్య వడిత్య కేశవ ఆకుల రాజు తదితరులు నాయకత్వం వహించడం జరిగింది.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని క్రైస్తవులు తాడేపల్లిగూడెంలో డిమాండ్ చేశారు. వక్తలు మాట్లాడుతూ దళితులు క్రైస్తవంలోకి మారిన , వారి ఆర్థిక పరిస్థితులు మారలేదని వాపోయారు . ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ క్రైస్తవులు పోరాటం చేస్తున్నారని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోక్కాల నాగ బుజ్జి , విక్టర్ పాల్ , జాన్ బాబు , శ్యామ్ కుమార్ , ఆశీర్వాదం , కనకరాజు , జై సింగ్ , సత్యానందం , శ్యామ్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితి మండపాలకు ఆన్లైన్ అనుమతి తప్పనిసరి

సిఐ గోపాలకృష్ణ యస్ ఐ సంతోష్ కుమార్



**చింతూరు సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి** : వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ప్రభుత్వ సింగిల్ విండో విధానం ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలని చింతూరు సీఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్ సూచించారు.మండపం ఏర్పాటు చేసే ప్రదేశంలో లౌడ్ స్పీకర్లు పెట్టి అర్ధరాత్రి వరకు ప్రజలకు సౌండ్ పొల్యూషన్ చేయరాదని తెలిపారు.నిమజ్జనం వివరాలను దరఖాస్తులో నమోదు చేయాలని తెలిపారు.ప్రజలు, వాహనదారులకు ఇబ్బంది కలిగేలా రహదారులకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేయరాదన్నారు.ప్రతి మండపం వద్ద కమిటీ సభ్యులు లేదా వాలంటీర్లు అందుబాటులో ఉండాలని, సాధ్యమైనంత వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో మద్యం సేవించి శాంతిభద్రతలకు ఆటంకం కలిగించకుండా నిబంధనలు పాటించాలని సీఐ స్పష్టం చేశారు.వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుల తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సీఐ గోపాలకృష్ణ,ఎస్ ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే తీరుతా: వడ్డీ

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** వైసీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే తీరుతానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వడ్డి రఘురాం నాయుడు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలపై నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం గురువారం నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురలీకృష్ణంరాజు, రాష్ట్ర మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన ఐడీ కార్డులను నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ తో సహా 143 హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు




చేశామని, కూటమి పాలనలో మట్టి, ఇసుక, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతోందని విమర్శించారు. మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని, నకిలీ సర్టిఫికెట్లతో నియామకాలు చేపట్టారని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ లేదా నవంబర్ లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.వడ్డి రఘురాం నాయుడు మాట్లాడుతూ జండా మూసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. బిఎల్ఏ లు కార్యకర్తలతో కలిసి ప్రజల్లోకి పార్టీ సేవా కార్యక్రమాలకు తీసుకెళ్లాలని సూచించారు. వారికి సముచిత న్యాయం కల్పించడంతోపాటు గౌరవాన్ని కల్పిస్తామన్నారు. వైసీపీని వీడి జనసేనలో చేరిన చేరినవారికి మన పార్టీలో ఉన్నప్పుడు తొలి ప్రధానేత ఉండగా,జనసేనలో అట్టడుగు స్థానం లభించిందని విమర్శించారు. పార్టీ కోసం ఎవరైతే కష్టపడి ఓడిపోయారు వారిని సర్పంచ్,ఎంపీటీసీలుగా చేస్తామన్నారు.గత పొరపాట్లను సరిదిద్దుకుని కార్యకర్తలను కలుపుకుంటూ నియోజకవర్గంలో వైసీపీ జండా ఎగురవేయడమే ప్రధాన లక్ష్యం అన్నారు. జగన్మోహన్ రెడ్డి అండదండలతో కార్యకర్తలు అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమం అనంతరం పార్టీ సభ్యత్వ డిజిటల్ కార్డులను కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అడవుల కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘన నివాళి

## నెల్లిపాకలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం

**ఎటపాక, మీ వార్త ప్రతినిధి:** అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలు భావితరాలకు నిత్య స్ఫూర్తిదాయకమని పలువురు అధికారులు కొనియాడారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక నెల్లిపాక అటవీ రేంజ్ కార్యాలయంలో ప్రత్యేక సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి పీవీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ, సహజ వనరులు, జీవవైవిధ్యాన్ని కాపాడే క్రమంలో అటవీ శాఖ సిబ్బంది ప్రాణాలకు తెగించి విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. అటవీ సంపదను రక్షించుకోవడం కేవలం





శాఖాపరమైన బాధ్యతే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి పౌర బాధ్యత అని స్పష్టం చేశారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని పర్యావరణాన్ని అందించాలంటే అడవులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అడవుల్లో అక్రమ కలప రవాణా, వేట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అరికడుతూ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక ఫారెస్ట్ రేంజ్ అధికారి పీవీవీఎస్ఎన్ మూర్తి, డీఆర్ఓ అశ్విని కుమార్, నల్లకుంట ఎఫ్ఎస్ఓ పి. శేఖర్‌రావు, తునికిచెరువు ఎఫ్ఎస్ఓ ఏ. సతీష్‌కుమార్, నెల్లిపాక ఎఫ్ఎస్ఓతో పాటు పలువురు బీట్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొని అమరవీరుల సేవలను స్మరించుకున్నారు.

# ఆదివాసి లారా నాన్ ట్రైబల్స్ కి భూములు అమ్మి చరిత్ర ద్రోహులుగా మిగలకండి

కుంజా శ్రీను

**చింతూరు, సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి :** పోలవరం ప్రాజెక్టు ముంపు పరిహారంలో భాగంగా 'వన్ టైమ్ సెటిల్మెంట్' ఓ టీ ఎస్ పద్ధతిలో పరిహారం అందుకున్న గిరిజనేతరులు నాన్-ట్రైబల్స్ ఏజెన్సీ ప్రాంతాలను వదిలి వెళ్లకుండా మళ్లీ ఇక్కడే తిష్టవేయడంపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చింతూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి ఏజెన్సీలోనే స్థిరనివాసాలు ఏర్పాటు చేస్తున్న నాన్ ట్రైబల్స్ పై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ఆర్ ఉఆర్ ప్యాకేజీ కింద చింతూరు ఏజెన్సీ పరిధిలో ఇప్పటివరకు 500 మందికి పైగా నాన్-ట్రైబల్స్ వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా ప్రభుత్వం నుండి పరిహారం పొందినట్లు తమ దృష్టికి వచ్చిందని కుంజా శ్రీను తెలిపారు.నిబంధనల ప్రకారం పరిహారం అందుకున్న వారు ప్రభుత్వం కేటాయించిన పునరావాస ప్రాంతాలకు తరలివెళ్లాల్సి ఉండగా అలా చేయకుండా రాజ్యాంగబద్ధమైన 1/70 చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సొమ్ముతో స్థానిక ఆదివాసులను మభ్యపెట్టి,ముంపు లేని ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా భూములు కొనుగోలు చేస్తూ మళ్లీ ఇక్కడే నివాసాలు, వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకుంటున్నారని



ఆరోపించారు. లిఅధికారుల తీరుపై విమర్శలు ఙ తక్షణమే ఖాళీ చేయించాలని డిమాండ్ అధికారులు చేతులకు డబ్బులు ఇచ్చి ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించేలా, భూములను దోచుకునేలా ప్రోత్సహిస్తున్నట్లుగా ఈ తీరు ఉందని దుయ్యబట్టారు.వన్ టైమ్ సెటిల్మెంట్ కింద పూర్తిస్థాయి పరిహారం పొందిన నాన్-ట్రైబల్స్ అందరినీ అధికారులు తక్షణమే బలవంతంగానైనా ఏజెన్సీ ప్రాంతం నుంచి ఖాళీ చేయించి పంపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లిఆదివాసీలు మేల్కోవాలి - భూములు అమ్మవద్దు:

ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రధాన మండల కేంద్రాలను ఇప్పటికే ఆక్రమించుకుని, ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్-ట్రైబల్స్ కి ఆదివాసీలు ఎవరూ కూడా తమ భూములను అమ్మవద్దని, అలా అమ్మితే సొంత జాతికే ద్రోహం చేసిన వారవుతారని హితవు పలికారు. కొంతమంది మధ్యవర్తులు (బ్రోకర్లు) బినామీ పేర్లతో భూముల కొనుగోలు ప్రక్రియ సాగిస్తున్నారని విమర్శించారు.

లి1/70 చట్టం మరియు జి .ఓ . ఎం ఎస్ . నం . 3 పై హెచ్చరిక: గతంలో కొంతమంది ఆదివాసీ ద్రోహులు గిరిజనేతరులకు సహకరించి వారిని ప్రోత్సహించడం వల్లే ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాలకు రక్షణగా ఉన్న జి.ఓ. నంబర్ 3 ను కోల్పోవాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అంతేకాకుండా, గిరిజన హక్కులకు గుండెకాయ లాంటి 1/70 చట్టాన్ని కూడా రద్దు చేయాలంటూ ఏజెన్సీలోకి అక్రమంగా ప్రవేశించిన గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. రాజ్యాంగబద్ధమైన ఏజెన్సీ హక్కులు, చట్టాలు అమల్లోకి రావాలంటే నాన్-ట్రైబల్స్ ఇక్కడి నుంచి వెళ్లిపోవాల్సిందేనని, ఆదివాసీలంతా తక్షణమే మేల్కోవాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పోలవరం జిల్లా అధ్యక్షుడు కూర చిట్టిబాబు,నాయకులు వెంకటేశ్వర్లు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం.లో ప్రజాదర్బార్

**నెల్లూరు జిల్లా రూరల్ సెప్టెంబర్ 11 (మీ వార్తా ప్రతినిధి )** ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గార్ల ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, కావున ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.వివిధ సమస్యలతో వస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాము.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజల సూచనలు, సలహాల మేరకే నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పనులు సాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

పై కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు అజయ్, బండి రమేష్, పట్నం అరుణమ్మ, జిలానీ, తదితరులు పాల్గొనారు.




## కాకాణిపై టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర ఆసక్తికర వ్యాఖ్యలు



**నెల్లూరు జిల్లా సెప్టెంబర్ 11 (మీ వార్తా ప్రతినిధి )** సోమిరెడ్డి డిగ్రీలు చదవలేదు..కల్తీ మద్యంలో డిప్లమోలు.చేయలేదు..డాక్యుమెంట్ ఫాబ్రికేషన్ లోనూ ఎలాంటి పట్టాలు పొందలేదు...కోర్టుల్లో డాక్యుమెంట్ల మాయం చేయడంలో పీజీ పట్టా తీసుకోలేదు వ్యవసాయం గురించి నేర్చుకున్నారు...ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ రంగం గురించి తెలుసుకున్నారు.. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల పక్షాన నిలవడం, నమ్ముకున్న పార్టీలో పనిచేయడం మాత్రమే నేర్చుకున్నారు

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**చింతలపూడి, సెప్టెంబర్ 11 ( మీ వార్త ప్రతినిధి ):** ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, ట్రేస్ ఇండియా, టుగెదర్ ఇండియన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులుదిడ్ల అంజలో, యు టి ఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్ ముస్తఫా ఆలీ, వీఆర్వో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి జి ఎమ్ అర్ కృష్ణారావు , ఎయిమ్స్ అంబేద్కర్ మిషన్ రాష్ట్ర కార్యదర్శి కాకర్ల సత్యం, జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపల్ స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు అంజిలో గారు మాట్లాడుతూ విద్య ద్వారానే పేదరికం పోతుందని, విద్యార్థినిలు అందరూ శ్రద్ధగా చదువుకోవాలని మంచి క్రమశిక్షణతో, ఉన్నత విలువలతో, ఉన్నతమైన గోల్స్ తో ముందుకు వెళ్లాలని, కష్టపడి చదవడం ద్వారా మాత్రమే ఉన్నతమైన ఉద్యోగాలు పొందగలుగుతున్నారని, విద్య ఒక్కటే మాత్రమే మన స్థితిగతులు మార్చగలుగుతుందని, తెలియజేశారు

## 100 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్





**చింతలపూడి, సెప్టెంబర్ 11 ( మీ వార్త ప్రతినిధి ):** నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు అతి త్వరలోనే అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ నేడు ఆసుపత్రి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణంలో జరుగుతున్న పనుల తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం జరగకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వ హయాంలో ఈ ఆసుపత్రి నిర్మాణం నత్తనడకన సాగింది. మా ప్రభుత్వం వచ్చాక దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట, టి.నరసాపురం మండలాల ప్రజలకు ఏలూరు, విజయవాడ వెళ్లాల్సిన అవసరం ఉండదు. అత్యవసర సేవలు, ప్రసూతి వైద్యం, స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు ఇక్కడే అందుతాయి. ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు అని, త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని అన్నారు. ఆసుపత్రి పూర్తయితే వైద్యుల కొరత లేకుండా చూస్తామని, అవసరమైన ఆధునిక పరికరాలు సమకూరుస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత..

**కుక్కునూరు, సెప్టెంబర్ 11 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు మండలంలో గల పెద్ద రావి గూడెం గ్రామానికి చెందిన పల్లెల మరేశ్వరి అనారోగ్యంతో బాధపడుతూ, మెరుగైన వైద్యం కోసం స్థానిక జనసేన నాయకత్వాన్ని సంప్రదించాగా వారి సూచన మేరకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.



దరఖాస్తును పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం ఆమెకు మెరుగైన వైద్య సహాయం కోసం రూ - 66572 ( అరవై ఆరు వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు ) మంజూరు చేసింది. మంజూరైన చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలు కి స్వయంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు స్పందిస్తూ, తనకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ నాయకులు చల్ల కోటి, గాడిద వెంకటేశ్వర్లు ,భద్రి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నరు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# గోశాలల సమస్యల పరిష్కారానికి, అనాథ గోవుల సంరక్షణకు వి హెచ్ పి వినతిపత్రం

**మచిలీపట్నం, సెప్టెంబర్ 11:(మీ వార్త ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్‌లో గోరక్షణ, గోసంవర్ధన, స్వదేశీ గో జాతుల పరిరక్షణకు ప్రత్యేక విధానం రూపొందించి, గోశాలలకు తగిన ప్రభుత్వ సహాయం అందించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11:30 గంటలకు పెద్ద సంఖ్యలో ప్రతినిధి బృందం కృష్ణా జిల్లా డి ఆర్ ఓ శ్రీ కె. శ్రీధర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. ప్రతినిధి బృందం గోశాలలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక, నిర్వహణ సమస్యలను డి ఆర్ ఓ దృష్టికి తీసుకెళ్లింది. ముఖ్యంగా పశుగ్రాసం, పశుదాణా ధరల పెరుగుదల, ఫీడింగ్ మెటీరియల్ సబ్సిడీల లభ్యత లేకపోవడం, పశువైద్య ఖర్చులు, మందులు, టీకాలు, నీరు, షెడ్లు, సిబ్బంది నిర్వహణ వంటి సమస్యలను వివరించింది. అనాథ, వదిలివేయబడిన గోవుల సంరక్షణ,అనాథగా మారిన, యజమానులు వదిలివేసిన, వృద్ధాప్యం లేదా అనారోగ్యం కారణంగా సంరక్షణకు నోచుకోని, గాయపడిన మరియు రక్షించబడిన గోవుల సంరక్షణ గోశాలలపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపుతోందని వి హెచ్ పి ప్రతినిధులు తెలిపారు. పాడి సామర్థ్యం తగ్గిన తరువాత లేదా ఇతర కారణాలతో గోవులను వదిలివేయడం వల్ల అవి రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు గురికావడంతో పాటు ఆకలి, గాయాలు, అనారోగ్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి గోవులను స్వచ్ఛందంగా రక్షించి గోశాలల్లో ఆశ్రయం కల్పిస్తున్న సంస్థలకు పశుగ్రాసం, వైద్యం, నీరు, సిబ్బంది మరియు జీవితాంతం సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక సహాయం అందించాలని కోరారు. ప్రతి రక్షించబడిన గోవుకు గుర్తింపు నమోదు చేసి, అర్హత కలిగిన గోశాలకు ప్రతి గోవుకు నిర్వహణ మరియు పశుగ్రాస సహాయం అందించే విధానం



రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లపై తిరిగే గోవుల సమస్య పరిష్కారానికి స్థానిక సంస్థలు, యానిమల్ హస్బండరీ డిపార్ట్మెంట్ మరియు గుర్తింపు పొందిన గోశాలల సమన్వయంతో రెస్క్యూ రిహబిలేషన్ షెల్టర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు.అనారోగ్య, గాయపడిన, వృద్ధ మరియు వికలాంగ గోవులకు అత్యవసర పశువైద్య సేవలు, మందులు, టీకాలు మరియు చికిత్స అందించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. ఉత్తరప్రదేశ్ తరహాలో గోసంవర్ధన విధానం,ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నంద్ బాబా మిల్క్ మిషన్ ద్వారా స్వదేశీ గోసంవర్ధనకు ప్రత్యేక పథకాలు, సబ్సిడీలు అమలు చేస్తున్న నేపథ్యంలో, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా గోశాలలు మరియు స్వదేశీ గోసంతతి అభివృద్ధికి ప్రత్యేక విధానం రూపొందించాలని వి హెచ్ పి కోరింది. వి హెచ్ పి ప్రధాన డిమాండ్లు
గోశాలలకు ప్రతి గోవుకు నిర్వహణ సహాయం అందించాలి. గతంలో అందించిన పశుగ్రాసం, పశు దాణా, ఫీడింగ్ మెటీరియల్ సబ్సిడీలను పునరుద్ధరించాలి. అనాథ, వదిలివేయబడిన, వృద్ధ, అనారోగ్య మరియు రక్షించబడిన గోవులను ప్రత్యేక ప్రభుత్వ సహాయ పరిధిలోకి తీసుకురావాలి.
గోశాలలకు పశువైద్య సేవలు, మందులు, టీకాలు అందించాలి. స్వదేశీ గో జాతుల శాస్త్రీయ బ్రీడింగ్ మరియు పరిరక్షణకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.
పశుగ్రాసం, ఫూడర్ కల్టివేషన్ శైలజ మరియు ఇతర మౌలిక వసతులకు సహాయం అందించాలి.
గుర్తింపు పొందిన గోశాలలకు పారదర్శకమైన నమోదు, పర్యవేక్షణ మరియు ఆర్థిక సహాయ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.ముఖ్యమంత్రి దృష్టికి వినతిపత్రంవినతిపత్రాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా ముఖ్యమంత్రికి పంపించాలని డి ఆర్ ఓ శ్రీ కె. శ్రీధర్ రెడ్డిని ప్రతినిధి బృందం కోరింది.అదనపు ప్రతిని వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్ ముఖ్యమంత్రి
గ్రీవెన్స్ సెల్ కు పంపించారు.
ఈ సందర్భంగా వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్, జిల్లా ప్రభారి శ్రీ పి నాయుడు ప్రతినిధి బృందాన్ని అభినందిస్తూ, గోరక్షణ, గోసంవర్ధన కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో శ్రీ గద్దం రాజు, శ్రీ కూనపురెడ్డి శ్రీనివాసరావు, శ్రీ మాగంటి అనిల్, శ్రీ పోసిన నరసింహారావు, శ్రీ మాదిరి కిరణ్, శ్రీమతి శరవణ లలిత కుమారి, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ దాస్, శ్రీ వర్రె రాజశేఖర్, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ కృషి వడ్డి, శ్రీ అర్జున్ ఏడుకొండలు తదితర వి హెచ్ పి కార్యకర్తలు పాల్గొన్నారు.గోరక్షణను కేవలం అక్రమ రవాణా నిరోధానికి పరిమితం చేయకుండా, రక్షణ--పునరావాసం--ఆశ్రయం--పశు గ్రాసం--వైద్యం--జీవితాంతం సంరక్షణతో కూడిన సమగ్ర విధానంగా ప్రభుత్వం రూపొందించాలని వి హెచ్ పి విజ్ఞప్తి చేసింది.

# శ్రీ గంగా అన్నపూర్ణ సమేత శ్రీ సిద్ధి రసలింగేశ్వర స్వామి ఆలయం లో రుద్రార్చన--సిందూరార్చన

**మచిలీపట్నం, సెప్టెంబర్ 11:(మీ వార్త ప్రతినిధి)** కాలేఖాన్ పేట -- నాగులేరు కాలువ గట్టు, మచిలీపట్నం భక్తి కార్యక్రమానికి సమరసత, దేశభక్తి జోడింపు 92 మంది మహిళలతో రుద్రార్చన--సిందూరార్చన కాలేఖాన్ పేట నాగులేరు కాలువ గట్టు వద్ద ఉన్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత శ్రీ సిద్ధి రసలింగేశ్వర స్వామి ఆలయం శుక్రవారం సాయంత్రం ఆధ్యాత్మిక సందేశంతో పాటు సామాజిక ఐక్యత, దేశభక్తికి వేదికగా నిలిచింది. విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా వారి సహకారంతో రాత్రి 7 గంటలకు నిర్వహించిన రుద్రార్చన--సిందూరార్చన కార్యక్రమంలో 92 మంది మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సామూహిక పూజలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. పూజ సమాజాన్ని కలిపే ప్రయత్నం ఈ కార్యక్రమం ప్రత్యేకత కేవలం సామూహిక పూజలోనే కాకుండా, దాని వెనుక ఉన్న సామాజిక సందేశంలో కనిపించింది. హిందూ సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఆత్మీయత పెరగాలని, సామాజిక దూరాలు తగ్గాలని, పరస్పర గౌరవం మరియు సోదరభావం బలోపేతం కావాలని నిర్వాహకులు సందేశం ఇచ్చారు. సామాజిక సమరసత మాటల్లో చెప్పే సిద్ధాంతం మాత్రమే కాకుండా, ప్రజల మధ్యకు వెళ్లి ఆచరణలో చూపించాల్సిన విలువ అని వారు పేర్కొన్నారు. దేవాలయం -- అందరినీ కలిపే వేదిక ప్రతి గ్రామం, ప్రతి ప్రాంతంలోని దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంతో పాటు సామాజిక ఐక్యతకు కూడా కేంద్రంగా మారాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కలిసి పూజించడం, కలిసి భజనలు చేయడం, ప్రసాదం స్వీకరించడం వంటి ఆధ్యాత్మిక అనుభవాలు మనుషుల మధ్య సహజమైన ఆత్మీయతను పెంచుతాయని తెలిపారు. వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఒకరి దేవాలయానికి మరొకరు వెళ్లి, ఒకే వేదికపై కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా "మనమంతా ఒకే సమాజం" అనే భావన బలపడుతుందని అన్నారు. సమరసతకు ఆచరణాత్మక రూపం సామాజిక సమరసతను కేవలం సభలు, సమావేశాలు, ప్రసంగాలకే పరిమితం చేయకుండా ప్రజల మధ్యకు తీసుకెళ్లడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఇళ్లకు వెళ్లడం, వారి దేవాలయాలను సందర్శించడం, వారితో కలిసి పూజా కార్యక్రమాల్లో



పాల్గొనడం, వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ఏర్పడే ఆత్మీయ సంబంధాలే సమాజ ఐక్యతకు బలమైన పునాదులని పేర్కొన్నారు. మహిళలతో ఆధ్యాత్మిక చైతన్యం కార్యక్రమంలో 92 మంది మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను తరువాతి తరాలకు అందించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని నిర్వాహకులు తెలిపారు.
మహిళల భాగస్వామ్యంతో నిర్వహించే సామూహిక కార్యక్రమాల ద్వారా కుటుంబ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించవచ్చని అన్నారు.
వందేమాతరం నుంచి జాతీయ గీతం వరకు కార్యక్రమానికి మరో ప్రత్యేకతగా మహిళా భక్తులు సంపూర్ణ వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించి, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. దీంతో కార్యక్రమం ఆధ్యాత్మికతతో ప్రారంభమై దేశభక్తి సందేశంతో మరింత విస్తృతమైన సామాజిక భావనను సంతరించుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ: "దైవభక్తి వ్యక్తిలో ధర్మాన్ని పెంచాలి; దేశభక్తి బాధ్యతను పెంచాలి; సమాజంలో సమరసత మనుషులను కలపాలి" అని పేర్కొన్నారు.
భక్తి -- సమరసత -- దేశభక్తి
దేవాలయంలో దైవభక్తి, సమాజంలో సమరసత, దేశం పట్ల దేశభక్తి --- ఈ మూడు విలువలు పరస్పర విరుద్ధమైనవి కావని, ఒకదానిని మరొకటి బలోపేతం చేసేవని నిర్వాహకులు తెలిపారు. ఆధ్యాత్మికత ద్వారా సేవాభావం, క్రమశిక్షణ, మంచితనం మరియు పరస్పర గౌరవం పెంపొందితే, ఆ విలువలు కుటుంబం నుంచి సమాజానికి, సమాజం నుంచి దేశానికి విస్తరిస్తాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న కార్యక్రమాలు వి హెచ్ పి కృష్ణా జిల్లా సహకారంతో ఇటువంటి రుద్రార్చన--సిందూరార్చన కార్యక్రమాలను వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తూ, మహిళలు మరియు స్థానిక భక్తులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తి కార్యక్రమాలను సామాజిక సమరసత, సాంస్కృతిక చైతన్యం మరియు దేశభక్తితో అనుసంధానిస్తూ మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.వీహెచ్ పి నాయకుల అభినందనలు కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు మరియు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకువి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్, జిల్లా ప్రభారి శ్రీ పి వి ఎస్ నాయుడు అభినందనలు తెలిపారు.92 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించి, హిందూ సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఆత్మీయత, సోదరభావం మరియు సామాజిక సమరసతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.
పాల్గొన్న వారు.ఈ కార్యక్రమంలో శ్రీ కూనపురెడ్డి శ్రీనివాసరావు, శ్రీ కోట శ్రీకాంత్, శ్రీ దూళిపాల రాము, శ్రీ వర్రె రాజశేఖర్, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ అనుమకొండ కృష్ణ, ఆలయ పూజారి శ్రీ ఫణి తదితరులు పాల్గొన్నారు. 92 మంది మహిళా భక్తుల భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, సామాజిక సమరసత మరియు దేశభక్తిని ఒకే వేదికపై కలిపిన కార్యక్రమంగా నిలిచింది."దేవాలయంలో భక్తి -- సమాజంలో సమరసత -- దేశం పట్ల భక్తి"
జై శ్రీరామ్
వందేమాతరం

## మీ భూమి -- మీ హక్కు పట్టాదారు పాస పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**మామిడికుదురు సెప్టెంబర్ 11(మీ వార్త విలేఖరి).** మామిడి కూతురు మండల ఎంపీడీవో ఆఫీసు నందు బి దొడ్డవరం 540, లూటుకూర్రు 800,రెండు గ్రామాలు కలిపి 1340 పట్టాదారు పాస పుస్తకాలు స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ ముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకం కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగింది.గతం లో ఏ ప్రభుత్వం నికి సాధ్యపడలేదని పెడుతున్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలు మోసం చేసిందని,కూటమి ప్రభుత్వం మాటలు కన్నా చేతల్లో చూపిస్తుందని పేర్కొన్నారు.వచ్చే స్థానిక సంస్థల్లో మనమందరం కలిసి కూటమి వ్యక్తిని నిలబెట్టి కలిసికట్టుగా పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాలం శ్రీనివాసరాజా, బోనం నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమల లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు బల్ల సతీష్,సొసైటీ చైర్మన్ మంద గాంధీ,అప్పన వీరబాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్ముల కొండలరావు, మాజీ సర్పంచ్ ఆడబాల



తాతకాపు, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, సీనియర్ నాయకులు కంకిపాటి నరసింహారావు,విల్ల సుబ్బారావు, వాసంశెట్టి కుమార్, మాజీ ఉపసర్పంచ్ తుండూరి బుజ్జి, మాజీ సర్పంచ్ బల్ల సత్యనారాయణ,ఆత్మ కమిటీ నెంబర్ పినిశెట్టి చంద్రశేఖర్, తెలగారెడ్డి బుల్లి నాగేశ్వరరావు,మెండు ఆదినారాయణ, కాపు కార్పొరేషన్ అధ్యక్షుడు సుధా బాబ్జి, చుట్టుగుల్ల కిషోర్, నగరం గ్రామ శాఖ జాలం సుబ్బారావు, గ్రామ శాఖ అడబాల చిన్ని, వానరాశి ప్రసాద్, మరియు ఎంపీడీవో తాసిల్దార్, రైతులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## సత్తా చాటిన జడ్.పి.హెచ్.ఎస్ చీరవల్లి విద్యార్థులు



**కుకునూరు సెప్టెంబర్ 11 (మి వార్తా ప్రతినిధి)** కుకునూరు మండలం చీరవల్లి ఈనెల 9 10 తేదీలలో ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో నిర్వహించిన ఏలూరు జిల్లా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో జడ్పీహెచ్ఎస్ చీరవల్లి విద్యార్థులు ప్రతిభను చూపించినారు వీరిలో ఎన్ రాజేంద్ర సాయి 9వ తరగతి విద్యార్థి అండర్ 18 విభాగంలో డిస్కస్త్రోలో జిల్లాలో ద్వితీయ స్థానం సంపాదించుకున్నారు వచ్చేనెల 2 నుండి 4 తేదీల వరకు కర్నూల్లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారు. విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించారు

## తిరువూరులో ఎస్‌బీఐ బ్యాంకు ఉద్యోగుల ధర్నా




**తిరువూరు సెప్టెంబర్ 11 (మీ వార్తా ప్రతినిధి)** దేశవ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో భాగంగా ఆందోళన యు ఎఫ్ బి యు పిలుపుతో తిరువూరు స్థానిక ఎస్‌బీఐ శాఖ ఎదుట ఉద్యోగుల బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగుల నినాదాలు చేసారు. 5-డే బ్యాంకింగ్ వీక్‌కు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పి ఎల్ ఐ లో చేసిన మార్పులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఉద్యోగుల డిమాండ్ వేతనాలు, పని పరిస్థితులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కోరిన ఉద్యోగులు డిమాండ్లపై స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల ధర్నా చేస్తామని అప్పటికీ స్పందన లేకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం మరింత తీవ్రమైన ఆందోళన చేస్తామని ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ రీజనల్ సెక్రటరీ బి.ఎల్.హెచ్. ప్రసాద్ హెచ్చరించారు.

## తాడేపల్లిగూడెంలో జనసేన పట్టణ కమిటీ సమావేశం



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై తాడేపల్లిగూడెంలో జనసేన పార్టీ పట్టణ కమిటీ సమావేశం పార్టీ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి ఆధ్వర్యంలో గురువారం జరిగింది.ఈ సమావేశంలో నరసాపురం పార్లమెంటరీ కో-కన్వీనర్లు చాగంటి మురళీకృష్ణ, చంద్రశేఖర్, లక్ష్మి ఈ సమావేశంలో పాల్గొన్నారు. జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, విస్తృతస్థాయి సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.35 వార్డుల ఇన్చార్జులు, అధ్యక్షులను కలిసి జనసేన పోటీ చేసే వార్డుల్లో బలంగా పనిచేయాలని, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గం అధికార ప్రతినిధి సజ్జా సుబ్బు,చాపల రమేష్,పాలూరి వెంకటేశ్వరరావు,మద్దాల మణికుమార్, బైనపాలేపు ముఖేష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, అధ్యక్షులు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు




**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 11 ( మీ వార్త ప్రతినిధి ):** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అసాంఘిక, అసభ్యకర నృత్యాలు చెయ్యకుండా మరియు శుభ కార్యక్రమాల సమయంలో మరియు వివిధ ఫంక్షన్ల సమయంలోనూ, పండుగ సమయాలలో డబ్బులు డిమాండ్ చేయకుండా ఉండాలని జంగారెడ్డిగూడెం ఏరియాలో ఉన్న ట్రాన్స్ జెండర్ లకు సూచించారు . చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ కార్యాలయ పరిధిలో జరిగిన సమావేశం లో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీ బిహెచ్ వెంకటేశ్వర్లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వి సుభాష్ ఎస్సైలు ఎన్ వీర ప్రసాద్ , వై మంగయ్య , లక్కవరం ఎస్ఐ షేక్ జబీర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.